
# జనవాహిని



**అర్జీత్‌సింగ్ వాయిస్‌కు ఫిదా అవ్వాల్సిందే..!**

8లో

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -35 - శనివారం 28-10-2023 | పేజీలు -4. | వెల రూ.2/-

## రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు సరికాదు

- ఎంపి గోరంట్ల వ్యాఖ్యలు ఆక్షేపణీయం

-మాజీ పిసిసి చీఫ్ శైలజానాథ్ ఖండన



2లో

## చోరీలకు చెక్..




- మొబైల్ రికవరీలో తెలంగాణ పోలీసులు టాప్
- 189 రోజుల్లో కోల్పోయిన 10,018 మొబైల్ ఫోన్లను సీఐడీ పోలీసులు రికవరీ
- 39 శాతం రికవరీతో దేశంలో సీఐడీ పోలీసులు టాప్
- మొబైల్ ఫోన్ల జాడ కనిపెట్టేందుకు సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్ట్రార్) పోర్టల్ విధానం

## జ్ఞానం జాతీయ సంపద



- జ్ఞానం ఎప్పుడూ వ్యక్తిగతమైనది కాదు
- అయోధ్యలో రామ మందిరం త్వరలో సిద్ధం
- ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

వివరాలు 2లో



మిగతా 2లో

## మంచి ఎప్పటికైనా నిలుస్తుంది

- నిజం తప్పక గెలుస్తుంది
- అంబేడ్కర్ రాసిన రాజ్యాంగమే మన దేశాన్ని నడిపిస్తోంది
- వాళ్లది ధనబలం.. మనది ప్రజాబలం
- వైసీపీ ప్రభుత్వం పని అయిపోయింది..!
- టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



## అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి

- కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాంరాం అంటారు
- దళితబంధుకు జైభీమ్ అంటారు
- అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మొద్దు
- గతపాలకులు రైతులకు రూపాయి ఇవ్వలేదు
- రైతుబంధుతో అన్నదాతలకు ఎదురు డబ్బులు ఇస్తున్నాం
- కర్షకుల బాధలు తెలిసే రైతుబంధు తెచ్చా
- సీతారామా ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లాలో కరవు మాయం
- 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం
- 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా అమలు
- రూ.400కే సిలిండర్ అందజేస్తాం
- పాలేరు ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



పాలేరు,అక్టోబరు 27 జనవాహిని

పార్టీల వైఖరిని పరిశీలించి.. ప్రజలు ఓట్లు వేయాలని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్ సూచించారు. అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మి ఓటు వేయొద్దని హితవు పలికారు. డబ్బు కట్టల అహంకారంతో వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారన్న ఆయన.. రైతు బంధు, కరెంట్ వద్దు అనే కాంగ్రెస్‌ను ఓడించాలన్నారు. తెలంగాణ కోసం 24 ఏళ్ల క్రితం గులాబీ జెండా ఎత్తానని బీఆర్?ఎస్? పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. పిడికెడు మందితో ఉద్యమం ప్రారంభించినప్పుడు కొందరు నవ్వారని గుర్తు చేసుకున్నారు. బక్క పలచని వ్యక్తి ఏం చేస్తారని అవహేళన

- మిగతా 2లో పేజీలో

## తెలంగాణలో గెలిస్తే బిసిని సిఎం చేస్తాం

- మాకు అధికారం అప్పగించండి..చేసి చూపుతాం
- సూర్యాపేట సభలో కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడి
- ప్రజాధికారాలను సురక్షితంగా ఉంచడమే ధ్యేయం
- నేడు భారత్?లో సవాళ్లు విసురుతున్న వ్యవస్థీకృత నేరాలు
- ఐపీఎస్?ల పాసింగ్? అవుట్ పరేడ్?లో అమిత్? షా



సూర్యాపేట,అక్టోబర్ 27 జనవాహిని

మాకు అధికారం కట్టబెడితే బిసి వ్యక్తిని తెలంగాణ సిఎం చేస్తామని కేంద్రహోంమత్రి అమిత్ షా ప్రకటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేతను సీఎంగా చేస్తామని అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు సూర్యాపేటలో బీజేపీ జనగర్జన సభ నిర్వహించింది. ఈ సభలో అమిత్ షా మాట్లాడుతూ..కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పే ధైర్యం కేసీఆర్‌కు ఉందా? బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం. బీజేపీని గెలిపిస్తే బీసీ నేతను సీఎం చేస్తాం. తెలంగాణకు బిఆర్ఎస్, కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు కుటుంబ రాజకీయాలే ముఖ్యం. కేటీఆర్‌ను సీఎం చేయడమే కేసీఆర్ లక్ష్యం. రాహుల్‌గాంధీను పీఎం చేయడమే సోనియా లక్ష్యం. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం అని అమిత్‌షా తెలిపారు. అందుకే తెలంగాణలో బీజేపీకి అధికారం ఇవ్వాలని, పార్టీ గెలిస్తే సీఎంగా బీసీ వ్యక్తిని నియమిస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు. దళితుడిని ముఖ్యమ ంత్రిని చేస్తామని, దళితులకు మూ౦ ఎకరాల భూమి ఇస్తామన్న సీఎం కేసీఆర్ హామీలు ఏమయ్యాయని అమిత్ షా ప్రశ్నించారు. కుటుంబ పార్టీలు ఎప్పటికీ తెలంగాణను అభివృద్ధి చేయలేవని అన్నారు. కేటీఆర్‌ను

మిగతా 2లో

## ప్రజలను మాయచేసేవారిపట్ల జాగ్రత్త



- ధరణిని వద్దంటున్న వారిని బంగాళాఖాతంలో కలపాల్సిందే
- బిఆర్ఎస్ వల్లనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమయ్యింది
- మానుకోట జిల్లా అయ్యింది..అభివృద్ధి సాధించింది
- మహబూబాబాద్ సభలో సిఎం కెసిఆర్ వెల్లడి

మహబూబాబాద్,అక్టోబర్ 27 జనవాహిని

ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి కానీ, అందులో ప్రజలే గెలవాలని సీఎం కేసీఆర్ అన్నారు. మాయ చేసేవారిని గెలిపించవద్దని కోరారు. గత రెండు దఫాలుగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను గెలిపించుకున్నారని, అద్భుతమైన ప్రగతి చూస్తున్నారని అన్నారు. మహబూబాబాద్‌కు పరిశ్రమలు కూడా రావాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ కోరారని అన్నారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ లో కూడా రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం లేదని అన్నారు. పక్కన కర్ణాటక లో కూడా 24 గంటల కరెంటు హామీ ఇచ్చి ఇప్పుడక్కడ పొలాలు ఎండబెడుతున్నారని విమర్శించారు. మహబూబాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే

మిగతా 2లో



## అధికారం శాశ్వతంకాదు.

- ప్రతిపక్షంలో కూర్చోవడానికి బీజేపీ సిద్ధం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటే
- ఇరు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు
- కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

2లో

## నాపై దాడులకు ప్లాన్ జరుగుతోంది

2లో

మంత్రి అంబటి సీరియస్ కామెంట్స్

నిన్న కారుపై గోధుమ బస్తా.. నేడు దాడి యత్నం:

టీడీపీ నేతలకు మంత్రి అంబటి స్ట్రాంగ్ వార్నింగ్

నాకు కులం ఉందని మర్చిపోవద్దని హెచ్చరిక

టీడీపీ నేతల ఓవరాక్షన్‌కు మంత్రి అంబటి రాంబాబు స్ట్రాంగ్ కౌంటరిచ్చారు.ఖమ్మంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి వెళ్తే కొందరు టీడీపీ వారు దాడికి యత్నించారు. దీంతో, ఖమ్మంలో నాకు నిరసన సెగ అంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి అంబటి సీరియస్ అయ్యారు.కాగా, మంత్రి అంబటి శుక్రవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు ఒక నిశ్చితార్థానికి వెళ్తే దాడి చేసే ప్రయత్నం చేశారు.



# చోరీలకు చెక్..

(మొదటి పేజి (తరువాయి)

హైదరాబాద్: ఫోన్ల దొంగతనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దొంగలు రద్దీగా ఉన్న ప్రదేశాలను టార్గెట్ చేసుకుని మొబైల్ ఫోన్లను ఈజీగా కొట్టేస్తుంటారు.
అయితే, దొంగతనం చేసిన ఫోన్లను రికవరీ చేయడంలో తెలంగాణ పోలీసులు టాప్ ప్లేస్ నిలిచి రికార్డు క్రియేట్ చేశారు. 189 రోజుల్లో కోల్పోయిన 10,018 మొబైల్ ఫోన్లను సీఐడీ పోలీసులు రికవరీ చేశారు.వివరాల ప్రకారం.. పోగొట్టుకున్న ఫోన్లలో 39 శాతం రికవరీతో దేశంలో నంబర్ వన్ స్థానంలో తెలంగాణ సీఐడీ పోలీసులు టాప్ ప్లేస్‌లో నిలిచారు. టెలికాం డిపార్ట్ మెంట్ సీఈఐఆర్ అప్లికేషన్‌ను ఉపయోగించి 189 రోజుల్లో కోల్పోయిన 10,018 మొబైల్ ఫోన్స్ రికవరీ పోలీసులు రికవరీ చేశారు. ఈ ఫోన్లను యజమానులకు అధికారులు తిరిగి ఇచ్చారు. దీంతో, హిస్టరీ క్రియేట్ చేశారు
తెలంగాణ పోలీసులు.అయితే, చోరీకి గురైన, పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల జాడ కనిపెట్టేందుకు అమల్లోకి తెచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టార్) పోర్టల్ విధానం సత్ఫలితాలిస్తోంది. ఏప్రిల్ 13వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా 780 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ నూతన పోర్టల్ విధానాన్ని డీజీపీ అంజనీకుమార్ ప్రారంభించారు. 60 మంది ట్రైనర్లకు తొలుత ఈ పోర్టల్ వాడకంపై శిక్షణ ఇచ్చారు. ఆ తర్వాత పూర్తిస్థాయిలో ఏప్రిల్ 20 నుంచి ఈ సీఈఐఆర్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో అమల్లోకి తెచ్చారు. అప్పటి నుంచి ఈ పోర్టల్ విధానంతో చోరీకి గురైన ఫోన్లను రికవరీ చేస్తున్నారు.
బాధితుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు మొత్తం 16,011 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ విధానంలో బ్లాక్ చేసినట్టు పోలీసులు చెప్పారు. రాష్ట్ర పౌరులెవరైనా తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్టయితే దగ్గరలోని మీసేవా లేదా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి సీఈఐఆర్ విధానంలో ఫిర్యాదు చేయవచ్చని పోలీసులు సూచించారు.

# నాపై దాడులకు ప్లాన్ జరుగుతోందన్న అంబటి

షి, తాడేపల్లి: ఖమ్మంలో హఠాత్తుగా పది మంది వచ్చి వేసేస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు వచ్చి దాడికి యత్నించారు. ఇలాంటి కులోన్మాదులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక మంత్రిగా సెక్యూరిటీ ఉన్న నాపైనే దాడి చేయాలని ప్రయత్నించారు.

**రెండు దాడులపై విచారణ జరగాలి..**

డబ్బు మదంతో కొందరు ఉన్మాదులు పేట్రేగిపోతున్నారు. వీరికి తోడుగా కొన్ని ఛానల్లు అంబటికి నిరసన సెగ అంటూ అసత్య ప్రచారం చేస్తున్నాయి. దాడులు చేస్తే చేతులు కట్టుకుని కూర్చోం. ఉన్మాదులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటాం. నిన్న నా కారుపై గోధుమల బస్తాలు పడటం, ఇవ్వాళ దాడికి యత్నించటంపై విచారణ జరగాలి.

**నన్ను చంపితే రూ.50 లక్షలు..**

గతంలో కార్తీక వనభోజనాల సమయంలో నన్ను చంపేసిన వారికి రూ.50 లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఈరోజు దాడికి ప్రయత్నించిన వారిలో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఇద్దరు పరారీలో ఉన్నారని పోలీసులు చెప్పారు. పెళ్లిళ్లు, ఫంక్షన్లకు వెళ్లినవారిపై కూడా దాడి చేస్తారా?. ఇలాంటి కులోన్మాదంతోనే వంగవీటి రంగాని హతమార్చారు. ముద్రగడ పద్మనాభం మీద కూడా దాడి చేశారు. ఇది ఎంత మాత్రం సహించరానిది. చంద్రబాబు మీద ప్రేమ ఉంటే అది వేరేలా వ్యక్తం చేసుకోండి. అంతేకానీ దాడులు చేస్తామంటే మేము చేతులు కట్టుకుని కూర్చోము.టీడీపీ నేతలకు దమ్ముంటే అలా చేయండి..టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్ని పిటిషన్లు వేసినా న్యాయస్థానాల నిబంధనల మేరకు నడుచుకుంటాం. ఆయన కదలికలను పసిగట్టాల్సిన అవసరం ఎవరికీ లేదు. అజ్ఞాత వ్యక్తి లేఖ రాశాడని చంద్రబాబు చెప్తున్నారు. ఆ లేఖ ఏంటో? రాసినదెవరో పోలీసుల విచారణలో తేలుతుంది. పెంద్యాల శ్రీనివాస్‌ని చంద్రబాబు దేశం దాటించారు. ఆయన్ని పిలిపించి సీఐడీకి అప్పగిస్తే చంద్రబాబుకు బెయిల్ వచ్చే అవకాశం ఉంది. తెలంగాణలో టీడీపీ పోటీ చేసే పరిస్థితే లేదు. ఇక తెలంగాణ టీడీపీ అడ్డా అని ఎలా అంటారు?. చంద్రబాబు తప్పు చేసి జైలుకు వెళ్లాడు. మీకు దమ్ముంటే రాజమండ్రి జైలు గోడలు పగులకొట్టండి. దాడికి యత్నించిన ఎనిమిది మంది ఒకే కులం వారు. వారికే కాదు నాకూ కులం ఉందని గుర్తు పెట్టుకోండి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇక, అంతకుముందు ఖమ్మంలో టీడీపీ నాయకులు ఓవరాక్షన్ చేశారు. ఓ ప్రైవేటు కార్యక్రమానికి మంత్రి అంబటి రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అంబటిని అడ్డుకునేందుకు టీడీపీ నేతలు అక్కడికి కర్రలతో వెళ్లారు. అక్కడ అంబటి రాంబాబుతో టీడీపీ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించారు. ఈ క్రమంలో టీడీపీ నేత కేతినేని హరీష్‌తో పాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# తెలంగాణలో గెలిస్తే బిసిని సిఎం చేస్తాం

(మొదటి పేజి (తరువాయి)

సీఎం చేయాలని కేసీఆర్ అనుకుంటున్నారని, రాహుల్ ను ప్రధానిని చేయాలని సోనియా అనుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితులు, పేదల వ్యతిరేక పార్టీ అని అన్నారు. పేద వారి కోసం కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా నెలకు 5 కిలోల చొప్పున ప్రతి వ్యక్తికి ఉచిత బియ్యం ఇస్తున్నామని అన్నారు. అయోధ్యలో రామజన్మభూమిలో రామ మందిరం నిర్మించాలా వద్దాఅని 550 ఏళ్ల నుంచి అక్కడ రామ మందిరం నిర్మించాలని పోరాడున్నాం. జనవరి నెలాఖరు నాటికి ఆ ఆలయంలో ప్రధాని మోదీ ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నారు. ఈసారి తెలంగాణలో బీజేపీని గెలిపిస్తారా? మళ్లీ ప్రధానిగా మోదీని గెలిపిస్తారా? కమలం గుర్తుకు ఓటేస్తారా? అందరూ రెండు చేతులు పైకెత్తి గట్టిగా చెప్పండి‘ అని అమిత్ షా తన ప్రసంగాన్ని ముగించారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఒక రాజకీయ అజ్ఞాని అంటూ టీపీసీసీ చీఫ్ కిషన్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. నివురు గప్పిన నిప్పులా తెలంగాణ ప్రజలున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని రాహుల్ గాంధీ అంటున్నారని.. అసలు బీఆర్ఎస్‌కు బీ టీం కాంగ్రెసేనన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను కంట్రోల్ చేసేది ఓవైసీ అని పేర్కొన్నారు. అమ్ముడు పోయే పార్టీ కాంగ్రెస్ అని.. కొనుగోలు చేసే పార్టీ బీఆర్ఎస్ అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ఒక మాఫియా చేతిలో బందీగా ఉందన్నారు. కుటుంబ, అవినీతి పాలన నుంచి తెలంగాణను విముక్తి కల్పిస్తామన్నారు. బీజేపీపై కారు కూతలు కూస్తే సంహించేది లేదన్నారు. రాహుల్ గాంధీకి తెలంగాణపై అవగాహన లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు సరికాదు

అనంతపురం,అక్టోబర్ 27 రాజకీయాల్లో వ్యక్తిగత కక్షలు ఉండకూడదని ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ అన్నారు. శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై హిందూపూర్ ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. చంద్రబాబుని ఇప్పటికే ఆధారాలు లేకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం అరెస్ట్ చేసింది. హిందూపురం వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం. గోరంట్ల మాధవ్ గురించి మాట్లాడి వేస్ట్. వైసీపీ ప్రభుత్వానికి సాగు, తాగునీరు విషయంలో సరైన ఎ÷-లానింగ్ లేదు. అనంతపురం జిల్లాలో అన్ని చెరువులను నింపాల్సిన అవసరం ఉంది. ఊఒఅ కాలువ సిస్టమ్ ద్వారా చివరి వరకు నీళ్లు తీసుకెళ్లాలి. హెచ్చుల్సీడ్యాంలో కేవలం 2.2 టిఎంసినీరు మాత్రమే నిలువ ఉంది. కనీసం 5.5 టీఎంసీల నీరు నిలువ ఉంచుకోవాలి. వైసీపీ నాయకులకు డ్యాంల పట్ల అశ్రద్ధ.. కనీసం క్రస్ట్ గేట్లు కూడా రిపేర్ చేయలేదు. 10 క్యూసెక్కుల నీరు వస్తోందంటే సిగ్గేస్తుంది. చెప్పుకోవడానికి కూడ సిగ్గుండాలి... నీటి వాటా పెంచాలి. ప్రభుత్వం తరపున స్పందన రాకపోతే జిల్లా కలెక్టర్‌ని కలుస్తాం. అప్పటికీ రాకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపునిస్తాం‘ అని శైలజానాథ్ అన్నారు.

# అధికారం శాశ్వతంకాదు..

హైదరాబాద్,అక్టోబరు 27 కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఒకటేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇరు పార్టీలు లోపాయికారి ఒప్పందంతో ముందుకు సాగుతున్నాయని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారం శాశ్వతం కాదని.. ప్రతిపక్షంలో కూర్చోవడానికి బీజేపీ సిద్ధమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370ని తొలగించిన చరిత్ర నరేంద్ర మోదీ ప్రభుత్వానిదేనని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చింది మోదీ సర్కార్ అని గుర్తు చేశారు. పాక్ ఐఎస్ఐ ద్వారా రూ.లక్షల కోట్లు భారత్‌లో చలామణి అయ్యేదని.. కానీ అక్రమ చలామణి కట్టడికి పెద్ద నోట్లు రద్దు చేసిన చరిత్ర బీజేపీదేనని పేర్కొన్నారు. హైదరాబాద్ నాంపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. భవిష్యత్‌లో పార్టీలోకి భారీగా చేరికలుంటాయని కిషన్‌రెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలంతా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని అన్నారు. పోరాటాలు, ఉద్యమాలు చేసిన తర్వాత కూడా.. తెలంగాణ మాఫియా చేతుల్లో బందీ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలు స్పందిస్తున్నారని తెలిపారు. బీజేపీపై కొంత మంది కారు కూతలు కూస్తున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేద్దామని కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు పని చేద్దామని.. కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి.. బీఆర్ఎస్ బీ టీమ్‌గా ఉందని ఆరోపించారు. హస్తం పార్టీ, భారత్ రాష్ట్ర సమితి రెండు పార్టీలకు.. ఏ టీమ్ ఎంఐఎం పార్టీ అని విమర్శించారు. బీజేపీ తెలంగాణ ప్రజల టీమ్ అని అన్నారు. అధికారం శాశ్వతం కాదని.. ప్రతిపక్షంలో కూర్చోవడానికి తాము సిద్ధమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.ఆర్టికల్ 370 తొలగించిన చరిత్ర మోదీ ప్రభుత్వానిది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చింది మోదీ ప్రభుత్వం. పాక్ ఐఎస్ఐ ద్వారా రూ.లక్షల కోట్లు భారత్‌లో చలామణి అయ్యేది. అక్రమ చలామణి కట్టడికి పెద్ద నోట్లు రద్దు చేసిన చరిత్ర బీజేపీది. బీజేపీ కార్యకర్తలంతా ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లాలి. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేద్దాం. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల మేరకు పని చేద్దాం. రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు అందరూ కలిసి పని చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థులకు కేసీఆర్ డబ్బులు పంచుతున్నారని ఆరోపించారు. హస్తం పార్టీ దోపిడీ, హత్యల పాలన.. ఉద్యమం పేరుతో ప్రజలను ఆగం చేసిన బీఆర్ఎస్ పాలన చూశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించనున్నట్లు చెప్పారు. కర్ణాటకను 5 నెలల్లో భ్రష్టు పట్టించారని ఆరోపించారు. గ్యారంటీ పథకాలను అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

# నేడు తెలంగాణ పర్యటనకు కర్ణాటక డిప్యూటీ సీఎం

హైదరాబాద్,అక్టోబరు 27 నేడు తెలంగాణలో కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పర్యటించనున్నారు. అలాగే, ఎల్లుండి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సైతం టీకాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. తాండూరు, పరిగి, చేవెళ్ల నియోజక వర్గాలలో డీకే శివకుమార్ ప్రచారం చేయనున్నారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు తాండూరు.. సాయంత్రం 4 నుంచి 5 వరకు పరిగి, అలాగే, సాయంత్రం 6 నుంచి 7 వరకు చేవెళ్లలో డీకే శివకుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఇక, కాంగ్రెస్ రెండో విడత అభ్యర్థుల
జాబితా విడుదల అవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ లో హస్తం పార్టీ నేతలు సమావేశం కానున్నారు. రేపటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మలి విడత ప్రచారం స్టార్ట్ కానుంది. దీంతో ఈ ప్రచారానికి సంబంధించిన అంశాలపై ఈ మీటింగ్ లో కాంగ్రెస్ నాయకులు చర్చించనున్నారు.

అయితే, ఎల్లుండి తెలంగాణకు రానున్న మల్లికార్జున ఖర్గే ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఎల్లుండి (ఆదివారం) మధ్యాహ్నం రెండు గంటలకు సంగారెడ్డిలో కార్నర్ మీటింగ్ లో పాల్గొననున్నారు.. అలాగే, నర్సాపూర్‌లో సాయంత్రం నాలుగు గంటలకు కార్నర్ మీటింగ్ నిర్వహించనున్నారు.. ఇక, చివరగా సాయంత్రం ఆరు గంటలకు మెదక్‌లో ఖర్గే పాదయాత్ర చేయనున్నారు.

# ప్రజలను మాయచేసే వారిపట్ల జాగ్రత్త

(మొదటి పేజి (తరువాయి)

అభ్యర్థి శంకర్ నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ధరణి తీసేసి బంగాళాఖాతం లో విసిరేస్తామని రాహుల్ గాంధీ, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అంటున్నారని గుర్తు చేశారు.బంగాళాఖాతం లో వేస్తామన్న వారినే తీసి బంగాళాఖాతంలో వేస్తామని అన్నారు. ధరణి వల్ల రైతు బంధు, రైతు బీమా డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తున్నాయని అన్నారు. పోడు సాగుదారులు అందరికీ పట్టాలు ఇచ్చామని, గతంలో వారిపై నమోదు చేసిన కేసులు మొత్తాన్ని మాఫీ చేశామని చెప్పారు. పోడు పట్టాలు ఇవ్వడమే కాకుండా, వారికి రైతు బంధు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ వచ్చింది కాబట్టి మహబూబాబాద్ జిల్లా అయింది. పట్టుబట్టి జిల్లా చేయించిన. అభివృది ఫలితాలు కన్పిస్తున్నాయి. అకేరు, మున్నేరు నది పొడవునా నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. అద్భుతంగా పంటలు పండిస్తున్నారు. మహబూబాబాద్ లో ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి కళకళలాడుతున్నాయి. రెండు ఎలక్షన్లలో శంకర్ నాయక్ ను గెలిపించినందుకు అభివృద్ధిని చూస్తున్నారు. మీ ఊర్లకు పోయి నేను చెప్పినదాన్ని చర్చించండి. నిజమేంటో తెలుసుకోండి. మాకు పరిశ్రమలు రావాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమ రావాలని కోరుతున్నారని అన్నారు. ప్రధానమంత్రి రాష్ట్రం గుజరాత్ లో కూడా 24 గంటల కరెంటు సరఫరా లేదు. వాళ్లు వచ్చి ఇక్కడ ధర్నాలు చేస్తున్నరు. నాడు ఎరువుల కోసం చెప్పులు లెన్లలో పెట్టినం. నేడు పుష్కలంగా ఎరువుల లభ్యం అవుతున్నాయి. ధాన్యం అమ్మితే నేరుగా బ్యాంకు ఖాతాలో జమయితా ఉన్నాయి. రైతు బందు డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తున్నాయి. ధరణితో లాభాలే ఉన్నాయి కానీ, నష్టాలు లేవు. మీ భూమి మీద మీకే అధికారం బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టబెట్టింది. ధరణి పోతే పైరవీ కారులు అధికారులు మళ్లా లంచాల వ్యవహారం మొదటికొస్తాయి. నేడు నేరుగా మీ ఖాతాల్లోకి వస్తున్నాయి. బీఆర్ఎస్ సర్కార్ వస్తే ఎటువంటి పైరవీలకు ఆస్కారం ఉండదు. పదేళ్ల నుంచి ప్రజారాజ్యం నడుస్తున్నది. 25 వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చినం. పోలీస్ కేసులు రద్దు చేసినం. రైతుబంధు, భీమా కూడా ఇచ్చినం. మేం ఎలక్షన్ల పేరుతో అబద్ధాలు చెప్పం. సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నాం. మళ్లీ అధికారంలోకి రాగానే రైతు బంధును క్రమంగా 16 వేలు చేస్తాం. పెన్షన్లు కూడా పెంచుకుందాం, మహిళలకు 3 వేల రూపాయలు ఇస్తాం. విద్యాసంస్థలను కూడా పెంచుతాం. తెలంగాణలో అద్భుతమైన అభివృద్ధి జరిగింది. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించండి. 60 ఏళ్లు మోసం చేసిన కాంగ్రెస్ నయా మోసం, నయా అబద్దాలు చెప్తుతూ మళ్లీ మీ ముందుకు వస్తుంది. దయచేసి వారికి ఓటు బుద్ధి చెప్పండి.

# జ్ఞానం జాతీయ సంపద

న్యూఢిల్లీ,అక్టోబర్27(ఆర్ఎన్ఎ): అయోధ్యలో రామ మందిరం త్వరలో సిద్ధమవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం అన్నారు. ఆలయ నిర్మాణంలో హిందూ ఆధ్యాత్మిక నాయకుడు జగద్గురు రాంభద్రాచార్యుల సహకారాన్ని కొనియాడారు. మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లోని జగద్గురు రాంభద్రాచార్య తులసి పీఠంలో జరిగిన బహిరంగ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, మన పురోగతి, గుర్తింపు కూడా అని అన్నారు. జనవరి 22న జరగనున్న రామ మందిర ప్రతిష్ఠాపన వేడుకకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం తనకు ఇచ్చిన ఆహ్వానాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. జగద్గురు రాంభద్రాచార్యుల జ్ఞానాన్ని ప్రశంసిస్తూ.. ఈ స్థాయి జ్ఞానం ఎప్పుడూ వ్యక్తిగతమైనది కాదు, ఈ జ్ఞానం జాతీయ సంపద అని ప్రధాని అన్నారు. తొమ్మిది మంది ముఖ్య రాయబారులలో ఒకరిగా స్వచ్ఛ భారత్ మిషన్‌లో ఆయన చేసిన కృషిని కూడా ప్రధాన మంత్రి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జగద్గురు రాంభద్రాచార్యులు రచించిన ‘అష్టాధ్యాయి భాష్య’, ‘రామానందాచార్య చరితం’, ‘భగవాన్ శ్రీ కృష్ణకి రాష్ట్రలీల’ అనే మూడు పుస్తకాలను ఆయన విడుదల చేశారు. పరిశుభ్రత, ఆరోగ్యం, క్లీన్ గంగ వంటి జాతీయ లక్ష్యాలు ఇప్పుడు సాకారమవుతున్నాయని ప్రధాని మోడీ అన్నారు. సంస్కృత భాష గురించి మాట్లాడుతూ, వెయ్యి సంవత్సరాల బానిసత్వ యుగంలో భారతదేశ సంస్కృతి, వారసత్వాన్ని నిర్మూలించడానికి ప్రయత్నాలు జరిగాయన్నారు. “కొందరు వ్యక్తులు ముందుకు తీసుకెళ్లిన బానిస మనస్తత్వం వల్ల సంస్కృతం పట్ల శత్రుత్వ భావన ఏర్పడింది%ా% సంస్కృతం సంప్రదాయాల భాష మాత్రమే కాదు, ఇది మన పురోగతి, గుర్తింపు భాష కూడా” అని ఆయన తన ప్రభుత్వాన్ని ఎత్తిచూపారు. దేశంలో సంస్కృతాన్ని ప్రోత్సహించేందుకు గత తొమ్మిదేళ్లుగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. చిత్రకూట్ అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేరుకుంటుందని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు. తులసి పీఠ్.. చిత్రకూట్‌లోని ఒక ముఖ్యమైన మత సామాజిక సేవా సంస్థ 1987లో జగద్గురు రామభద్రాచార్యచే స్థాపించబడింది. హిందూ మత సాహిత్యం ప్రముఖ ప్రచురణకర్తలలో ఒకటి. అంతకుముందు రోజు చిత్రకూట్‌కు చేరుకున్న తర్వాత, ప్రధాని మోడీ ప్రసిద్ధ రఘుబీర్ ఆలయంలో ప్రార్థనలు చేశారు. పారిశ్రామికవేత్త దివంగత అరవింద్ భాయ్ మఫత్‌లాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు.

# మంచి ఎప్పటికైనా నిలుస్తుంది

విజయవాడ,అక్టోబర్27వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ధనబలం, తెలుగుదేశం పార్టీది ప్రజాబలం.. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వం పని అయిపోతుందన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి.. శ్రీకాళహస్తిలో నిజం గెలవాలి కార్యక్రమంలో భువనేశ్వరి ప్రసంగిస్తూ.. ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు ఆత్మగౌరవం, చంద్రబాబు ఆత్మవిశ్వాసం తెచ్చారన్నారు.. 49 రోజులుగా చంద్రబాబును జైలులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు..చంద్రబాబు నాయుడు అవినీతి చేశారని ప్రజలు నమ్మడం లేదన్న ఆమె.. పరిశ్రమలు ఏర్పాటు చేయటం తప్పా..? అమరావతి రాజధాని నిర్మించడం తప్పా%ా%? పోలవరం కట్టడం తప్పా..? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఇక, ఏపీ అంటే అరాచకం, అప్పుల రాష్ట్రం అంటూ సంచలన ఆరోపణలు చేశారు. మళ్లీ చంద్రబాబు బయటకు వచ్చి మరింత ఉత్సాహంగా ప్రజల కోసం పనిచేస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు..

రాబోయే కురుక్షేత్ర యుద్ధంలో టీడీపీ, జనసేన కూటమి విజయం తథ్యం అనే జోస్యం చెప్పారు నారా భువనేశ్వరి. అభివృద్ధికి పాటుపడటమేనా చంద్రబాబు చేసిన నేరం? రాష్ట్రమే కుటుంబంగా 45 ఏళ్లుగా అభివృద్ధికి పాటుపడటమేనా చంద్రబాబు చేసిన నేరం. తన విజన్ తో ఐటీ రంగానికి ప్రోత్సాహం అందించి యువతకి ఉద్యోగాలు కల్పించడమే చంద్రబాబు చేసిన పాపమా..? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు నారా భువనేశ్వరి.. ప్రజలు, కార్యకర్తలు నా మీద చూపిస్తున్న ప్రేమ,
అభిమానాలే ఈ పోరాటంలో నాకు శ్రీరామరక్షగా అభివర్ణిం చారు నారా భువనేశ్వరి. ఇక, చంద్రబాబు అరెస్ట్‌ను తట్టుకోలేక మృతిచెందినవాళ్ల కుటుంబాలను పరామర్శించి..
టీడీపీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు నారా భువనేశ్వరి.. నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి యాత్రకు పూనుకున్న విషయం విదితమే.

# అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి

(మొదటి పేజి (తరువాయి)

చేశారన్నారు. రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ ఒక దశలో మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ కోసం నిరాహార దీక్షకు దిగితే తనను ఖమ్మం జైలులోనే పెట్టారని సీఎం గుర్తు చేసుకున్నారు
. ఖమ్మం జిల్లా పాలేరులో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల వేళ.. పార్టీల వైఖరిని పరిశీలించి ప్రజలు ఓట్లు వేయాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. అవకాశాల కోసం పార్టీలు మారే వారిని నమ్మి ఓటు వేయొద్దని హితవు పలికారు. డబ్బు కట్టల అహంకారంతో వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దన్నారు. రాష్ట్ర సంపద పెరుగుతున్నా కొద్దీ.. సంక్షేమ




పథకాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గతంలో ఏ పాలకులూ రైతులకు రూపాయి
ఇవ్వలేదన్న కేసీఆర్?.. రైతుబంధు పథకం తెచ్చి అన్నదాతలకు ఎదురు డబ్బులు ఇస్తున్నామని తెలిపారు. కర్షకుల బాధలు తనకు తెలుసని.. అందుకే రైతుబంధు తెచ్చానని వెల్లడించారు. ధాన్యం దిగుబడిలో పంజాబ్ తర్వాత స్థానానికి చేరుకునా ౨ మన్నారు. ఈ క్రమంలోనే సీతారామా ప్రాజెక్టు పూర్తయితే.. ఖమ్మం జిల్లాలో కరవు అనేదే ఉండదని కేసీఆర్? పేర్కొన్నారు. రైతుబంధు ఉండాలో వద్దో.. ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. రైతు బంధు, కరెంట్ వద్దు అనే కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.

# దేశంలో అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరు ఐఐఎస్‌సీ ఎంపిక

లండన్, అక్టోబర్ 27 ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యాసంస్థలకు సంబంధించి 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్' విడుదలయ్యాయి. మనదేశం నుంచి అత్యున్నత విద్యాసంస్థగా బెంగళూరులోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్' (ఐఐఎస్‌సీ) నిలిచింది. 2024 ఏడాదికి ర్యాంకింగ్స్‌లో అమెరికా, బ్రిటన్‌లకు చెందిన ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు తొలిస్థా నాల్లో నిలిచి సత్తా చాటాయి. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం, స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మొదటి రెండు స్థానాల్లో ఉంటే.. బ్రిటన్‌కు చెందిన ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ వర్సిటీలు 4, 5 ర్యాంకుల్లో ని లిచాయి. ఇంపీరియల్ కాలేజ్ లండన్ పదో ర్యాంకులో ఉంది. భారతదేశానికి సంబంధించినంత వరకు ఫిజికల్ సైన్స్, ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, లైఫ్ సైన్స్ స్జబెక్టుల్లో బెంగళూరు ఐఐఎస్‌సీ అగ్రస్థానంలో నిలిచింది. ఈ సంస్థ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్‌లలో 100-125 ర్యాంకుల కేటగిరీ లో; ఫిజికల్ సైన్స్‌లో 201-250 ర్యాంకుల కేటగిరీలో ఉంది. లైఫ్ సైన్సెస్‌లో 201-250 ర్యాంకుల కేటగిరీలో స్థానం దక్కించుకుంది. తెలంగాణ నుంచి హైదరాబాద్ ఐఐటీకి ఇంజినీరింగ్ విభాగంలో 201-600 ర్యాంకుల కేటగిరీలో స్థానం లభించింది. ఇంజినీరింగ్ కేటగిరీలో అన్నా విశ్వవిద్యాలయం 301-400 ర్యాంకుల కేటగిరీలో చోటు దక్కించుకోగా.. జామియా మిల్లియా ఇస్లామియా, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ,
శూలిని యూనివర్సిటీ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్; శిక్షా 'ఒ' అనుసంధాన్ డీమ్డ్ యూనివర్సిటీలు 401-500 ర్యాంకుల కేటగిరీలో నిలిచాయి. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ, ఐఐటీ గువాహటి, విట్ యూనివర్సిటీ వంటివి 201-600 ర్యాంకుల కేటగిరీలో ఉన్నాయి .601-800 ర్యాంకుల కేటగిరీలో అమిటీ యూనివర్సిటీ, అమృత విశ్వవిద్యాపీఠం, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్-పిలాని, ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ, ఐఐటీ (ఇండి యా స్కూల్ ఆఫ్ మైన్స్) ధన్‌బాద్, ఐఐటీ పట్నా ఉన్నాయి. ఇంజినీరింగ్ కాకుండా ఇతర విభాగాల్లో ప్రతిష్ఠాత్మక ఢిల్లీ



విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయాలు ఆర్ట్స్, హ్యుమానిటీ స్ స్జబెక్టులకు సంబంధించి 501-600 ర్యాంకుల కేటగిరీలో నిలిచాయి. సైకాలజీలో భారతదేశం నుం చి ఈ జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక వర్సిటీ.. ఢిల్లీ విశ్వవిద్యాలయం. ఈ విద్యాసంస్థ 401- 500 ర్యాంకుల కేటగిరీలో స్థానం సంపాదించింది. వాణిజ్యం-అర్థశాస్త్రాల్లో జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ ఇదే కేటగిరీలోకి వచ్చింది. క్లినికల్ అండ్ హెల్త్‌లో మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ 201-250 ర్యాంకుల కేటగిరీలో నిలవగా, సామాజిక శాస్త్రాల్లో లవ్లీ ప్రొఫె షనల్ యూనివర్సిటీ 401-500 ర్యాంకుల కేటగిరీలో చోటు దక్కించుకున్నాయి.

## జమిలికి 30 లక్షల ఈవీఎంలు అవసరం!



న్యూ ఢిల్లీ,అక్టోబర్ 27 జమిలి ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘానికి సుమారు 30 లక్షల ఈవీఎంలు అవసరమవుతాయని, సన్నద్ధతకు ఏడాదిన్నర సమయం అవసరమని ప్ర భుత్వ వర్గాలు వెల్లడించాయి.జమిలి నిర్వహణ సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి కోవింద్ నేతృ త్వంలో కేంద్రం ఓ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జమిలి ఎన్నికల రోడ్‌మ్యాప్‌ను లా కమిషన్ ..కమిటీకి అందజేసింది.

## మణిపూర్‌లో ఇంటర్నెట్‌పై నిషేధం పొడిగింపు




ఇంఫాల్, అక్టోబర్ 27 రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని పునరుద్ధరిస్తామన్న మణిపూర్ సీఎం ఎన్ బీరేన్‌సింగ్ చెప్పిన మాటలు అమల్లోకి రాలేదు. మొబైల్ ఇం టర్నెట్‌ను అక్టోబర్ 31వరకు పొడగిస్తూ బీరేన్‌సింగ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్వేష ప్రసం గాలు, రెచ్చగొట్టే ఫొటోలు, వీడియోలతో సంఘ విద్రోహ శక్తులు శాంతిభద్రతలను దెబ్బతీసే అవకా శముందన్న భయంతో బ్యాన్‌ను పొడగిస్తున్నాం' అని రాష్ట్ర హోం శాఖ కమిషనర్ తాజాగా నోటిఫి కేషన్ జారీచేశారు.

## మేజర్ల ప్రేమ వివాహాలను పెద్దలు కాదనలేరు



న్యూఢిల్లీ, అక్టోబర్ 27: మేజర్లయిన పిల్లల పెళ్లిళ్లను పెద్దలు అడ్డుకోలేరని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. వివాహానికి తగిన వయసు కలిగిన యువతీయువకులు తమకు ఇష్టమైన భాగస్వా మిని వివాహం చేసుకోవచ్చని, ఇటువంటి సందర్భంలో ఆ జంటల వివాహానికి తల్లిదండ్రులు లేదా వారి కుటుంబ సభ్యులు అభ్యంతరం చెప్పలేరని, రాజ్యాంగం ఆ జంటకు రక్షణ కల్పిస్తుందని ఢిల్లీ హైకోర్టు తేల్చిచెప్పింది. తల్లిదండ్రుల ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకున్న జంటలకు పోలీసు లు రక్షణ కల్పిస్తారని, అవసరమైన పక్షంలో వారి కుటుంబ సభ్యులకు కూడా పోలీసులు రక్షణ అందిస్తారని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. భార్యాభర్తల వివాహ హక్కును ఏ విధంగానూ తక్కువ చేయకూ డదని, ఇలాంటి జంటలకు రక్షణ కల్పించాల్సిన రాజ్యాంగపరమైన బాధ్యత ఆ రాష్ట్రంపై ఉందని జస్టిస్ తుషార్ రావు గేదెల అభిప్రాయపడ్డారు. ఢిల్లీ హైకోర్టు ఒక కేసులో.. తల్లిదండ్రుల ఇష్టానికి విరుద్ధంగా వివాహం చేసుకున్న ఒక జంటకు పోలీసు రక్షణ కల్పిస్తూ, మేజర్లయిన యువతీయువకు లు తమకు ఇష్టమైన వ్యక్తిని వివాహం చేసుకునే అవకాశం రాజ్యాంగం కల్పించిందని కోర్టు పేర్కొం ది. తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఒక జంట న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. వీరిలో భర్తపై నమోదైన తప్పుడు ఎఫ్‌ఐఆర్‌ను గత ఆగస్టులో కోఆర్డినేట్ బెంచ్ రద్దు చేసిందని జస్టిస్ గేదెలకు చెప్పారు. కాగా ఎఫ్ఐఆర్ పెండింగ్‌లో ఉన్న సమయంలోనే వారు వివాహం చేసుకుని, ఆనందంగా జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ దంపతులకు హాని జరగకుండా చూసుకోవాలని ఢిల్లీ హైకోర్టు పోలీసులను ఆదేశించింది.

## చాక్లెట్లలో ప్రమాదకరమైన లోహ పదార్థాలు

న్యూ ఢిల్లీ,అక్టోబర్ 27 పిల్లలు, పెద్దలు ఎంతో ఇష్టంగా తినే చాక్లెట్లలో ఆరోగ్యానికి హాని చేసే సీసం, క్యాడ్మియం అధికంగా ఉన్నట్లు కన్జ్యూమర్ రిపోర్ట్స్ అనే సంస్థ వెల్లడించింది. అమెరికాలోని ఏడు క్యాటగిరీల్లో 48 చాక్లెట్ ఉత్పత్తులను పరీక్షించినట్లు సంస్థ తెలిపింది. 16 ఉత్ప త్తుల్లో ఈ లోహాలు ప్రమాదకర
స్థాయిలో ఉన్నట్లు వెల్లడించింది. డార్క్ చాక్లెట్ బార్స్, మిల్క్ చాక్లె ట్ బార్స్, కోకో పౌడర్, చాక్లెట్ చిప్స్, హాట్ కోకో మిక్స్, బ్రౌనీస్, చాక్లెట్ కేక్‌లను పరీక్షించినట్లు తెలి పింది. చా÷-లకెట్ల ద్వారా ఈ లోహాలు ఎక్కువ కాలం శరీరంలోకి చేరడం వల్ల నరాల వ్యవస్థ, రోగని రోధక వ్యవస్థ, మూత్ర పిండాలు దెబ్బతింటాయని తెలిపింది. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు

**ఎక్కువగా నష్టపోతారని వివరించింది.**

### గ్రీన్‌కార్డు అప్లికెంట్లకు ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ కార్డు




వాషింగ్టన్, అక్టోబర్ 27 అమెరికాలో శాశ్వత నివాసం కోసం గ్రీన్‌కార్డు పొందాలంటే దర ఖాస్తుదారులు చాలా ఏళ్లు ఎదురు చూడాల్సి వస్తోంది. ఇలాంటి వారికి ఊరట కలిగించేలా ఎంప్లా య్‌మెంట్ ఆథరైజేషన్ కార్డు(ఈఏడీ) అందజేయాలని వైట్‌హౌస్ కమిషనర్ గురువారం ప్రభుత్వాని కి అధికారికంగా సిఫార్సు చేశారు. అధ్యక్షుడు జో బైడెన్ ఆమోద ముద్ర వేస్తే ఈఏడీ మంజూరు పక్రియ ప్రారంభం కానుంది. దీనివల్ల లక్షలాది మంది భారతీయులకు లబ్ధి చేకూరుతుంది.

## గాజాలో భూతల యుద్ధం ప్రారంభం



రఫా, అక్టోబర్ 27 ఇజ్రాయెల్ యుద్ధ ట్యాంకులు గురువారం ఉత్తర గాజాలోకి అడుగు పెట్టాయి. హమాస్ స్థావరాలే లక్ష్యంగా భూతల దాడులు చేపట్టాయి. సుమారు 250 స్థావరాలే దాడు లు చేసినట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ దాడుల్లో కొందరు మిలిటెంట్లను హతమార్చి వారి మౌలిక సదుపాయాలను, యాంటీ-ట్యాంక్ మిస్సైల్ లాంచింగ్ పొజిషన్లను ధ్వంసం చేసినట్టు తెలిపింది. తిరిగి యుద్ధట్యాంకులు వెనక్కి వచ్చేసినట్టు పేర్కొంది. మరోవైపు గాజా-లెబనాన్ సరిహ ద్దులో గురువారం వైమానిక, డ్రోన్ దాడులు చేసినట్టు పేర్కొన్నది. యుద్ధం కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది. మందుల కొరత వల్ల క్షతగాత్రుల ఇన్‌ఫెక్షన్ల రేటు కూడా పెరుగుతోం ది. ఇదిలావుంటే, ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడికి ఇండియా-మధ్య ప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ ఒక కారణమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్‌తో కలిసి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే తన అభిప్రాయా నికి ఆధారాలు లేవని.. ఇజ్రాయెల్ అనుసంధానత, ప్రాంతీయ అనుసంధానం కోసం తాము చేస్తున్న ప్రయత్నాల వల్ల ఈ దాడులు జరిగి ఉండొచ్చన్నారు.

## కెసిఆర్ పాలనలో రైతాంగం ఎంతో ధైర్యం : వినోద్‌కుమార్

వరంగల్,అక్టోబర్27 :తెలంగాణ ఉద్యమానికి వరంగల్ కేంద్రంగా పనిచేసిందని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణ సాధించామని తెలిపారు. 2009లో తెలంగాణ ఇచ్చినట్టే ఇచ్చిన కాంగ్రెస్ వెనక్కి లాక్కుందని విమర్శించారు. అప్పుడే తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ఉంటే శ్రీకాంతాచారి లాంటి వాళ్ల ఆత్మబలిదానాలు చేసుకునేవారు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, వర్ధన్నపేట ఆరూరి రమేశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కర్ఫ్యూలు, 144 సెక్షన్లు లేవని చెప్పారు. హైదరాబాద్ న్యూయార్క్‌లా ఉందని సినీ నటుడు రజనీకాంత్ మెచ్చుకున్నారని గుర్తుచేశారు. పార్లమెంటులో ప్రతిరోజు తెలంగాణ ప్రగతి మార్మోగుతుందని చెప్పారు. కరోనా వల్ల మూడేండ్లపాటు రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. అయినా తెలంగాణ ఆర్థికంగా అగ్రగామిగా ఉందని ఆర్బీఐ చెప్పిందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతోనే సాధ్యమైందని స్పష్టం చేశారు. మిషన్ కాకతీయతో చెరువు కట్టలకు రక్షణ ఏర్పడిందని, తద్వారా భూగర్భ జలాలు పెరిగాయని చెప్పారు. భూగర్భ జలాల పెరుగుదల ఐఏఎస్ ట్రైనీలకు పాఠమైందని వెల్లడించారు.

## బ్రిటన్‌లో భారతీయ విద్యార్థుల వెతలు



లండన్, అక్టోబర్ 27 బ్రిటన్‌లో భారతీయ విద్యార్థుల కష్టాలు చెప్పనలవికాకుండా ఉ న్నాయి. ఉన్నత చదువుల కోసం అక్కడికి వెళ్లిన విద్యార్థులు నిలువ నీడలేక ఇబ్బందులు పడుతు న్నారు. ముగ్గురు నలుగురు ఉండాల్సిన గదుల్లో 8-10 మంది సర్దుకొంటూ తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. పడుకోవటానికి చోటు లేని గదులకు కూడా ఒక్కో విద్యార్థి నెలకు లక్ష రూపాయలకు పైనే అద్దె చెల్లించాల్సి వస్తోంది. ఆర్థిక మందగమనంలో ఉన్న బ్రిటన్‌లో నివాస భవనాల నిర్మాణం తగ్గుముఖం పట్టడంతో భారతీయ విద్యార్థులకు అద్దె ఇల్లు సంపాదించటం తలకు మించిన పనిగా మారింది. అసలే ఇరుకు గదులు.. అయినా లక్షల్లో కిరాయి కట్టాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతు న్నారు. లండన్‌లోని కింగ్స్ క్రాస్ ప్రాంతంలో వారానికి ఇంటి అద్దె రూ.30,124 (299 పౌండ్లు) చెల్లించాల్సి వస్తోంది. ఈ లెక్కన నెలకు ఇంటి అద్దె రూ.1.2 లక్షలకు పైమాటే. అంటే ఒక గదిలో నలుగురు విద్యార్థులు అద్దెకు ఉంటే.. అందరూ కలిసి నెలకు అక్షరాలా రూ.5 లక్షలు చెల్లించాల్సి వస్తోంది. దాంతో ఐదుగురు ఉండగలిగే గదిలో 8 మంది సర్దుకొంటున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక,
అందరికీ ఒకటే స్నానాల గది. ఒకటే వంటగది. అద్దె ఇల్లు వెతుక్కోవటంలోనే విద్యార్థుల సమయమంతా గడిచిపోతోందని విద్యార్థులు వాపోతున్నారు.

ఇలా అద్దె ఇండ్ల సంక్షోభం ఏర్పటడానికి కారణం బ్రిటన్‌లో ఆర్థిక మందగమనమే. 2020లో ఆ దేశం లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా 29,048 గదులను నిర్మించగా, 2023 నాటికి అది 13,543కు పడిపోయింది. విద్యార్థుల వలస మాత్రం పెరుగుతూనే ఉన్నది. 2019లో 36,612 మంది భారతీయ విద్యార్థులు బ్రిటన్ వెళ్లగా, ఆ సంఖ్య 2021నాటికి 77,855కు చేరింది. 2022 సంవత్సరంలో బ్రిటన్‌లో 55 ,465 మంది భారతీయ విద్యార్థులు ఉన్నట్టు కేంద్రప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. కొత్తగా ఇళ్లు కట్టడానికి భూమి సరిపోకపోవటంతో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఇండ్లు నిర్మించటాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎడిన్‌బరో ప్రాంతంలో ఇటీవల ఓ కంపెనీ భారీ స్థాయిలో విద్యార్థుల గదుల నిర్మాణానికి పూనుకోగా స్థానికులు అడ్డుకొ న్నారు. చాలాప్రా ంతాల్లో ఆసియా విద్యార్థులకు ఇళ్లను అద్దెకు ఇచ్చేందుకు యజమానులు నిరాకరిస్తున్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ పాలన : ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్,అక్టోబర్27 ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ పరిపాలన కొనసాగిస్తున్నారని, ప్రజా, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరోసారి బీఆర్ఎస్ ను ఆశీర్వదించాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ నుంచి మంత్రి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.

## మహువాకు ఎథిక్స్ కమిటీ సమన్లు



న్యూఢిల్లీ, అక్టోబర్ 27 తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా పార్లమెంటులో ప్రశ్నలు అడగడం కోసం ఓ వ్యాపారవేత్త నుంచి ముడుపులు స్వీకరించినట్లు వచ్చిన ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ విచారణ ప్రారంభించింది. ఈ ఆరోపణలు చేసిన న్యాయవాది జై అనంత్ దేహద్రాయ్ , బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే స్టేట్‌మెంట్లను ఈ కమిటీ నమోదు చేసింది. ఈ కేసులో తనవాదనను వినిపించేందుకు ఈ నెల 31న తమ ఎదుట హాజరుకావాలని మహువాను కోరినట్లు ఈ కమిటీ చీఫ్, బీజేపీ ఎంపీ వినోద్ కుమార్ సోన్‌కర్ చెప్పారు.

## అస్సాం సీఎం హిమాంతకు ఈసీ నోటీసు



న్యూఢిల్లీ, అక్టోబర్ 27 ఛత్తీస్‌గఢ్ ఎన్నికల ప్రచారం సభలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన బీజేపీ నేత, అస్సాం ముఖ్యమంత్రి హిమాంత బిశ్వ శర్మకు కేంద్ర ఎన్నికల సంఘం నోటీసు జారీ చేసింది. ఛత్తీస్‌గఢ్‌లోని కవార్ధాలో ఈనెల 18వ తేదీన జరిగిన ఎన్నికల ప్రచార సభలో హిమాం త శర్మ మాట్లాడుతూ..'ఒక చోటికి ఒక అక్బర్ వచ్చాడంటే అతడు మరో 100 మంది అక్బర్‌లను పి లుస్తాడు. అందుకే సాధ్యమైనంత త్వరగా అక్బర్‌ను పంపించివేయాలి. అలా చేయలేకపోతే కౌశల్య మాత పుట్టిన ఈ నేల అపవిత్రమవుతుంది' అంటూ రాష్ట్ర కేబినెట్‌లోని ఏకైక ముస్లిం మంత్రి మహ్మ ద్ అక్బర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా తమకు సమాధాన మివ్వాలని ఆదేశించింది. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

## జమ్మూలో భారత సైనిక పోస్టులపై పాక్ రేంజర్ల కాల్పులు



జమ్మూ,అక్టోబర్ 27 పాకిస్తాన్ రేంజర్లు భారత జవాన్లను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డారు. గురువారం రాత్రి జమ్మూలోని అర్నియా సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వద్ద భారత సై నిక పోస్టులపై కాల్పులు జరిపారని బీఎస్ఎఫ్ అధికారులు తెలిపారు. తాము తగిన రీతిలో ప్రతి స్పందిస్తున్నామని, పాకిస్తాన్
రేంజర్లకు ధీటుగా సమాధానం చెబుతున్నామని వెల్లడించారు. పాకిస్తా న్ భూభాగం నుంచి రాత్రి 8 గంటలకు కాల్పులు ప్రారంభమయ్యాయని, ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17న అర్నియా సెక్టార్‌లో పాక్ రేంజర్ల కాల్పుల్లో బీఎస్ఎఫ్ జవాను ఒకరు గాయపడ్డారు.

# జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన...

కర్నూలు అక్టోబర్ 27 : జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రించేలా ప్రజలను చైతన్యపరిచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంకాలం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో మత్తు పదార్థాల నియంత్రణ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులు , కాలేజీ విద్యార్థులు మత్తు పదార్థాల కు దూరంగా ఉండే విధంగా పాంప్లెట్స్ , పోస్టర్స్ , ర్యాలీలు నిర్వహించి జిల్లా ప్రజలందరినీ మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా , చైతన్య పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పాఠశాలలు, కళాశాలల్లో నోటీసు బోర్డులలో పోస్టరు ప్రదర్శించాలని, ఉదయం ప్రార్థన సమయంలో మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను చైతన్యవంతం చేయాలని సూచించారు..గ్రామ వార్డు సచివాలయాల్లో కూడా పోస్టర్లను ప్రదర్శించి ప్రజలందరినీ చైతన్య పరచాలన్నారు.. కర్నూలు నగరం,ఇతర పట్టణాలు, మండల కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి జిల్లా మొత్తం మత్తుపదార్థాలు సేవించకుండా చైతన్య పరచాలని సూచించారు..

పది రోజుల క్రిందట సి-బెలగల్ మండలం బురాన్ దొడ్డి- 2 లో మహిళా పోలీసు మత్తు పదార్థాల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని , అందువలన మండల కేంద్రాలలో మున్సిపల్ కమిషనర్ , మండల అభివృద్ధి అధికారి , పోలీస్ వారు మరియు మహిళా పోలీసు ల ద్వారా ప్రతి 15 రోజులకు ఒకసారి పాఠశాలలు , కళాశాలలు మరియు అవసరమైన ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించి మత్తు పదార్థాలు నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశిస్తామని కలెక్టర్ తెలిపారు.లి



జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ జిల్లాలో శ్రామికులు , కార్మికులు ఉండు ప్రదేశాలు , నిర్మానుష్య ప్రదేశాలు , పాడుబడ్డ భవనాలు , బస్టాండ్ లు , రైల్వే స్టేషన్ మొదలగు ప్రదేశాలలో గస్తీ నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 13 కేసులు నమోదు చేశామని, 54 కేజీల గంజాయి స్వాధీ పరచు కున్నామని తెలియజేశారు. స్వాధీన పరుచుకున్న గంజాయి ని ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన తర్వాత నిర్వీర్యం చేస్తామని తెలియజేశారు .జిల్లాలో ఎక్కడ మత్తు పదార్థాలు లభించకుండా , సేవించకుండా ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కు వివరించారు.

ఈ సమావేశానికి ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ , పత్తికొండ ఆర్డిఓ నీలపు రామలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ , డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్, డీఈవో రంగా రెడ్డి , డీఎఫ్ఓ పల్లె శివశంకర్ రెడ్డి, కర్నూలు ఆర్డిఓ హరిప్రసాద్,



వ్యవసాయ , సోషల్ వెల్ఫేర్ , ఎక్సైజ్ , డిప్యూటీ కమిషనర్ లేబర్ , వైద్యాధికారులు మరియు డ్రగ్స్ నియంత్రణ అధికారులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో వైసిపి నాయకులు అక్రమ కేసులు బనాయిస్తే భయపడే ప్రసక్తే లేదు

-భవిష్యత్తుకు గ్యారంటీ (రచ్చబండ), ఓటర్ లిస్టు ప్రక్రియను చేపట్టాలని బూత్ ఇంచార్జులకు సూచించిన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.

-బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం 45 రోజులపాటు ఉంటుంది.


-భవిష్యత్తుకు గ్యారెంటీలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి భరోసా ఇవ్వాలి.

-అధికార పార్టీ నాయకులు ఎలాగైనా మళ్ళీ గెలవాలని ఓటర్ లిస్టు ద్వారా తప్పిదాలు చేస్తున్నారు ఆ తప్పిదాలను సరిచూసుకోవాలి.

-డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి.








డోన్ :పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు శుక్రవారం డోన్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు,డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, బేతంచేర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరావు యాదవ్,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ నియోజకవర్గ టిడిపి అబ్జర్వర్ కమతంకాటమయ్య, హాజరయ్యారు.ఈ సమావేశంలో ధర్మవరం మన్నేసుబ్బారెడ్డిమా ట్లాడుతూ....బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం 45 రోజుల పాటు ఉంటుందని,

ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు ట్రైనింగ్ ఇచ్చిన విధంగా పని చేయాలని అన్నారు. అంతేకాకుండా భవిష్యత్తుకు గ్యారంటీ లోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించి భరోసా ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా ఈ రెండు రోజుల్లో ఓటర్ లిస్టు వస్తుందని ఓటర్ లిస్టును సరిచేసుకోవాలి , అధికారపార్టీ నాయకులు ఎలాగైనా మళ్ళీ గెలవాలని ఓటర్ లిస్టు ద్వారా తప్పిదాలు చేస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులు ఓటమి భయంతో అక్రమ కేసులు పెట్టాలనిచూస్తున్నారని, అక్రమ కేసులు పెడితే ఇక్కడ ఎవరూ భయపడరని అన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర , డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్ , రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ క్రిష్టియన్ సెల్ కమిటీ నాయకులు మేకల నాగరాజు, నంద్యాల జిల్లా తెలుగుదేశంపార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, దేవరబండ వెంకట నారాయణ గౌడ్, జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షులు సత్యం,తిమ్మయ్య యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి సుంకయ్య, పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి,నంద్యాల జిల్లా రైతు కమిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి రైతు కమిటీ అధ్యక్షులు మల్లయ్య, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, అంకిరెడ్డి,

జాకీరుల్ల బేగ్, ఎంఎస్,

పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లె రమేష్, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, అడ్వకేట్ లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్,బేతంచేర్ల మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, నియోజకవర్గ టిడిపి తెలుగుయువత కమిటీ నాయకులు కమలాపురం రమేష్,

క్లస్టర్ ఇంచార్జ్ మధుసూదన్, జిల్లా టిడిపి బీసీ సెల్ కమిటీ నాయకులు మల్లెంపల్లె జయ్యన్న, రాంమూర్తి, యాపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, బేతంచేర్ల మండలం టిడిపి ఉపాధ్యక్షులు బుక్కాపురం లక్ష్మన్న, ఉడుములపాడు సర్పంచ్ రామాంజనేయులు, ఎద్దుపెంట ఈశ్వరయ్య, చల్లా వీరాంజనేయులు, లోకేష్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.-సిఐటియు.

డోన్ మీటర్ రీడర్ల సమస్యల పరిష్కారం కొరకు అనంతపురం నుండి వారు తలపెట్టిన బైకు జాతాను అనుమతులు లేవనే కారణంతో పోలీసులు అడ్డుకొని నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మీటర్ రీడర్ల యూనియన్ ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు రాజు అన్నారు.శుక్రవారం స్థానిక కొండపేటలోని సిఐటియు కార్యాలయంలో వారు మాట్లాడుతూ, అనుమతుల కొరకు పది రోజుల క్రితమే కోరినా ఎటూ తేల్చకుండా తీరా బయలుదేరే సమయంలో అడ్డుకోవడం దారుణం అన్నారు.వాస్తవానికి ఈరోజు శ్రీకాకుళం,కడప,అనంతపురం ప్రాంతాల నుండి బైక్ జాతాలు బయలుదేరి ఈ నెల 31న విజయవాడలోని ధర్నా చౌకు చేరవలసి ఉండిందని అయితే అనంతపురం నుండి బయలుదేర వలసిన జాతాను మాత్రమే అడ్డుకోవడంలో ఉన్న ఔచిత్యం ఏమిటని పోలీసులను వారు ప్రశ్నించారు.మీటర్ రీడర్లు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వయంగా రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడుతూ, విద్యుత్తు మీటర్ రీడర్లు కాంట్రాక్టర్లతో నలిగిపోతూ,శ్రమ దోపిడీకి, వెట్టి చాకిరీకి గురి అవుతున్నారని వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని తెలిపారని కానీ నాలుగు సంవత్సరాలు గడిచినా అమలు కాలేదని వాటి సాధన కొరకే బైకు జాతాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.రాష్ట్ర పరిధిలో సుమారు 3800మంది మీటర్ రీడర్లు 10 నుండి 25 సంలకు పైగా సంస్థని నమ్ముకుని పని చేస్తున్నారని,స్మార్ట్ మీటర్లు వస్తున్న నేపథ్యంలో వారి ఉపాధికి ప్రమాదం ఏర్పడబోతు న్నదని కావున వారికి సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఐటిఐ అర్హత కలిగిన వారికి షిఫ్ట్ ఆపరేటర్లు గాను,వాచ్ టు వార్డు గాను,నాన్ టెక్నికల్ అర్హత కలిగిన వారిని వాచ్మెన్,ఆఫీస్ బాయ్ లుగా నియమించాలని కోరారు. ప్రస్తుతం యాజమాన్యం నిర్ణయించిన పీస్ రేటును కాంట్రాక్టర్లు సక్రమంగా అమలు చేయడం లేదని,పని దినాలు తగ్గించడం వలన వేతనాలు తగ్గి కుటుంబ పోషణ దుర్భరంగా మారిందని పైగా గడువులోగా బిల్లింగ్ పూర్తి చేయడానికి ఉరుకులు, పరుగులు పెడుతూ అనారోగ్య సమస్యలకు, మానసిక ఒత్తిడికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బిల్లింగ్ పూర్తి అయిన తర్వాత లైన్మెన్




కింద డి-లిస్టు మరియు ఎంఎస్ లు మార్చడంవం టిపనులు చేయిస్తున్నారన్నారు.ఇప్పటికైనా మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించి నెలవారీ వేతనాలు అమలు చేయాలని,యాజమాన్యమే నేరుగా వేతనాలు చెల్లించాలని,

కుదించిన పని దినాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జి.కొండయ్య, మీటర్ లీడర్ల యూనియన్ జిల్లా నాయకులు రామకృష్ణుడు, రామనాయుడు, మోటార్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం



ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 27, అందరికి సంక్షేమ పథకాలు,అందుకే జగనన్న ప్రభుత్వ లక్ష్యం, అందుకే సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం అన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట మరో సారి నిరూపించారని,

అందుకే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర్ రెడ్డి ఇంటి ముందు ఏళ్ల తరబడి రోడ్ కు నోచుకోకుండా ఉన్న దానికి శుక్రవారం వైసీపీ ప్రభుత్వం లో స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్న కేశవరెడ్డి ఆధ్వర్యం లో 25 లక్షల రూపాయలతో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఇది కదా ప్రజా ప్రభుత్వం అని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

ఎమ్మిగనూరు పట్టణంలో 27వ వార్డు నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, పట్టణంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సచివాలయం వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న వారికి తప్పకుండా ప్రభుత్వం పథకాలు అందిరికి అందే విధంగా చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమీషనర్, డిఈఈ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో నేరచట్టాల బిల్లుకు ఆమోదం

హైదరాబాద్,అక్టోబరు 27 75వ బ్యాచ్? ఐపీఎస్? ట్రైనీలు శిక్షణా కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్?లో కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి కేంద్ర హోంమంత్రి అమిత్? షా ముఖ్య అతిథిగా వచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న 175 మంది ఐపీఎస్?లకు తమ సందేశాన్ని ఇచ్చారు. త్వరలోనే ఆంగ్లేయుల మూడు చట్టాలను మార్పు చేసి.. కొత్త చట్టాలతో భారత్? ముందుకు సాగుతోందని తెలిపారు. వివిధ రకాల వ్యవస్థీకృత నేరాలు నేడు భారత్?లో సవాళ్లు విసురుతున్నాయని అమిత్? షా పేర్కొన్నారు. క్రిప్టో కరెన్సీతో దేశ ఆర్థికవ్యవస్థ బలహీనానికి యత్నిస్తున్నారని.. హవాలా, నకిలీ నోట్ల కట్టడికి మరింత పటిష్ఠంగా పోరాడాలని సూచించారు. శిక్షణ పూర్తైన ఐపీఎస్?లు ఈ సమస్యలపై పోరాడతారనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. : హైదరాబాద్?లోని నేషనల్? పోలీస్? అకాడమీలో 75వ బ్యాచ్? ఐపీఎస్?ల పాసింగ్? అవుట్ పరేడ్?లో ముఖ్య అతిథిగా కేంద్ర హోంమంత్రి అమిత్? షా పాల్గొన్నారు. ట్రైనీ ఐపీఎస్?ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ బ్యాచ్?లో శిక్షణ పూర్తి చేసుకున్న 175 మంది ట్రైనీ ఐపీఎస్?లకు కృతజ్ఞతలు తెలిపారు. టాపర్?గా నిలిచిన కాలియాకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం తెలుగు రాష్ట్రాలకు 14 మంది ట్రైనీ ఐపీఎస్?ల ను కేటాయించారు. : ఆంగ్లేయుల కాలం నాటి 3 నేర చట్టాలు సీఆర్పీసీ, ఐపీసీ, ఎవిడెన్స్?ను మార్చాల్సి ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. మూడు చట్టాల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసి.. పార్లమెంటు ముందు ఉంచిందని గుర్తు చేశారు. త్వరలోనే నేర చట్టాలకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందుతుందని అమిత్? షా అన్నారు. ఆంగ్లేయుల చట్టాలు పోయి.. భారత్? చేసిన కొత్త చట్టాలతో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. శాసనాలను సురక్షితంగా ఉంచడమే పాత చట్టాల ఉద్దేశమని..

ప్రజల అధికారాలను సురక్షితం గా ఉంచడం కొత్త చట్టాల ఉద్దేశమని వివరించారు. శం శతాబ్ది ఉత్సవాల్లో ఉన్నప్పుడు ప్రస్తుత ట్రైనీ ఐపీఎస్?లు కీలక స్థానాల్లో నిలబడతారు. దేశం రుణం తీర్చుకోవటానికి మీకు ఎంతో మంచి అవకాశం లభించింది. దేశాన్ని ప్రపంచంలోనే ముఖ్య స్థానంలో నిలపడానికి మీకు సదవకాశం వచ్చింది. దేశాన్ని రాబోయే 25ఏళ్లలో ప్రపంచంలో అన్ని రంగాల్లో నిలిపేందుకు ప్రధాని మోదీ ప్రణాళిక రచించారు. దీన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మీరంతా మీవంతు పాత్ర పోషించాలి. ఎన్పీఏ ఏర్పడిన 75 ఏళ్లలో ఎంతో మంది ఐపీఎస్?లకు ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకొని దేశానికి సేవ అందించారని తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని.. ఐపీఎస్? శిక్షణ పొందిన వారిలో మహిళలు ఉన్నారని అమిత్ షా తెలిపారు. ఎన్నో సంఘర్షణల తర్వాత భారత్?కు స్వాతంత్ర్యం వచ్చిందని.. మహానుభావుల బలిదానాల ద్వారా స్వాతంత్ర్యం లభించిందని చెప్పారు. నేడు విశ్వయవనికపై భారత్? సత్తా చాటుతోందని ఉద్ఘాటించారు. కర్తవ్య నిర్వహణలో 36 వేలకు పైగా పోలీసులు బలిదానాలు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం సూర్యాపేటలో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో అమిత్ షా పాల్గొననున్నారు.

# చైనా మాజీ ప్రధాని లీ కెకియాంగ్ కన్నుమూత

న్యూఢిల్లీ,అక్టోబర్27 చైనా మాజీ ప్రధాని, ఆర్థికవేత్త లీ కెకియాంగ్ (68) కన్నుమూశారు. ఈ మేరకు అక్కడి స్థానిక మీడియా వెల్లడించింది. 2013-2023 వరకు దాదాపు దశాబ్దం కాలం పాటు చైనా ప్రధానిగా కెకియాంగ్ సేవలందించారు. డ్రాగన్ ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న షీ జిన్?పింగ్?కు అత్యంత సన్నిహితుడని లీకి పేరుంది. గుండెపోటుతో శుక్రవారం తెల్లవారుజామున ఆయన కన్నుమూసినట్లు అక్కడి మీడియా తెలిపింది. 2013 నుంచి మార్చి 2023 వరకు ఆయన చైనా ప్రధానిగా సేవలందించారు. ప్రస్తుత చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్కు ఆయన అత్యంత సన్నిహితుడిగా లీ కెకియాంగ్?కు పేరుంది. ఈ ఏడాది మార్చిలో ప్రధాని పదవి నుంచి వైదొలిగిన తర్వాత ఆయన షాంఘైలో విశ్రాంతి తీసుకొంటున్నారు. జిన్పింగ్ అధ్యక్ష పదవీకాలం మూడోసారి పొడిగించకపోతే.. లీ కెకియాంగ్ ఆ స్థానానికి పోటీపడే ప్రధాన వ్యక్తుల్లో ఒకరు. జిన్?పింగ్ తర్వాత ఆ స్థాయి నేతగా గుర్తింపు పొందారు. అయితే జిన్?పింగ్? మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టి అత్యంత శక్తిమంతమైన నేతగా ఎదిగిన తర్వాత ఆయన ప్రభావం సన్నగిల్లింది. ఇక ఈ ఏడాది ఆయన్ను పక్కనపెట్టి.. లీ చియాంగ్ను ప్రధానిగా చేశారు జిన్పింగ్.


పేకింగ్ యూనివర్శిటీలో లీ కెకియాంగ్ ఆర్థికవేత్తగా పనిచేశారు. స్వేచ్ఛా మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను లీ కెకియాంగ్ సమర్థించేవారు. కానీ, అందుకు భిన్నంగా జిన్పింగ్ మాత్రం మార్కెట్పై పూర్తి నియంత్రణ ఉండాలని కోరుకొనేవారు. గత మార్చిలో లీ కెకియాంగ్ చివరిసారిగా ఓ పబ్లిక్ మీటింగ్లో మాట్లాడారు. 'అంతర్జాతీయంగా పరిస్థితులు ఎంతగా మారినా.. చైనా అభివృద్ధి మాత్రం ఆగదు. యాంగ్జీ, యెల్లో నదులు వెనక్కి పారడం జరగదు' అని లీ అన్నారు. 2020లో ఓ సందర్భంలో.. 'చైనాలో 60 కోట్ల మంది ప్రజలు నెలకు కేవలం 140 డాలర్లతో జీవనం సాగిస్తున్నారు' అని లీ వ్యాఖ్యానించారు. కెకియాంగ్ చేసిన ఈ వ్యాఖ్యలు దేశంలోని ఆర్థిక అసమానతలపై చర్చకు దారితీశాయి.

'చైనాలో ఆర్థిక సమస్యలను గుర్తించడం అంటే.. పరిష్కారాలను వెతకడమనే' అని కెకియాంగ్ చెప్పారు. అయితే సాధారణంగా చైనా కమ్యూనిస్ట్? పార్టీ- సీసీపీలో ఇంజినీర్ల ఆధిపత్యం ఎక్కువుంటుంది. కానీ, లీ కెకియాంగ్ ఆర్థిక వేత్త కావడం గమనార్హం. చైనాలోని అన్హుయి ప్రావిన్స్లో గల ఓ కమ్యూనిస్టు పార్టీ అధికారి ఇంట్లో 1955 జులై 1న లీ కెకియాంగ్ జన్మించారు. 1976లో స్థానికంగా అధికార పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. దేశంలో సాంస్కృతిక విప్లవం సమయంలో లీ పొలం పనులు చేసేవారు. కానీ, ఆ తర్వాత చైనా కమ్యూనిస్టు పార్టీలో లీ రెండో శక్తిమంతమైన నేతగా ఎదిగారు.

# సంపాదకీయం

## తెలుగు రాష్ట్రాల్లో రసవత్తర రాజకీయాలు !

తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. తెలంగాణలో ఎన్నికల వేడి రాజుకుంటోంది. పరస్పర విమర్శలు, ప్రచారాలతో హోరెత్తుతోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం తీవ్రరూపం దాలుస్తోంది. రైతుబంధుపై ఇసికి కాంగ్రెస్ ఫిర్యాదు..దానిపై మంత్రులు ఇతర నేతల విమర్శలతో మరింత వేడెక్కుతోంది. ఇక ఆంధ్రాలో ఎన్నికలకు ముందు వాతావరణం సాగుతోంది. పరస్పర విమర్శలు, ఆరోపణలతో ఇక్కడా రణక్షేత్రం నడుస్తోంది. అన్నింటికి మించి దివంగత ఎన్టీఆర్ తనయలు ఇద్దరూ ఎపి రాజకీయాల్లో తారాజువ్వల్లా దూసుకుని వచ్చారు. ఎపి బిజెపి అధ్యక్షురాలిగా పురంధేశ్వరి రాజకీయాలు చేస్తుంటే...నారా చంద్రబాబు నాయుడు జైలుకు పరిమితం కావడంతో ఆయన



భార్య నారా భువనేశ్వరి నేరుగా రాజకీయాల్లోకి దిగారు. నిజంగా తన కూతుళ్లు ఇంతగా రాజకీయ పరిణతి చెందినవారని ఆనాడు ఎన్టీఆర్ ఊహించి ఉండరు. అలా అనుకుని ఉంటే చంద్రబాబు రాజకీయ జీవితానికి ఆనాడే తెరపడేది. తనకూతుళ్లనే ఆయన రాజకీయాల్లోకి తీసుకుని వచ్చి ఉండేవారు. కానీ అల్లుడు చంద్రబాబును నమ్మిన ఎన్టీఆర్ రాజకీయ కుట్రలకు బలయ్యారు. సొంత అల్లుడే కుట్రతో పదవీచ్యుతుడిని చేశారు. ఇప్పుడా పాపం పండిందా అన్నట్లుగా చంద్రబాబుకు కూడా జైలు జీవితం తప్పడం లేదు. రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఎందుకంటే తనకు రాజకీయభిక్ష పెట్టిన గురువు అద్వానీనే పక్కకు పెట్టిన ఘనుడు మన ప్రధాని మోడీ. రాష్ట్రపతిగా అవకాశం వచ్చినా ఇవ్వకుండా రామ్‌నాథ్ కోవింద్‌ను తెరపైకి తెచ్చి అద్వానీకి దక్కాల్సిన గౌరవాన్ని దక్కకుండా చేశారు. దేశ రాజకీయాల్లో ఇదో చారిత్రక తప్పిదంగా, మాయని మచ్చగా నిలిచిపోనుంది. ఇకపోతే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం రంజుగా సాగుతోంది. జగన్‌ను ఎదుర్కొనే క్రమంలో ఎన్టీఆర్ కూతుళ్లు పోటీపడి విమర్శలకు దిగుతున్నారు. ఎపిలో మద్యం దుకాణాలు, బ్రీవరీజెస్‌పైనా, ఆర్థిక సమస్యలపైనా పురంధేశ్వరి ఆరోపణలు సంధించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వమే మద్యంలో భారీ స్కామ్‌కు పాల్పడుతోందని ఆమె ఆరోపణలు సంధించారు. కేంద్రానికి ఫిర్యాదు చేశారు. నాసిరకం మద్యం తయారీ నుంచి సరఫరా వరకూ వైసీపీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి, మిథున్ రెడ్డి కుంభకోణానికి పాల్పడు తున్నారని, వీరికి రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తోందని పురందేశ్వరి సంచలన ఆరోపణలు చేశారు. మద్యం తయారీ డిస్టిలరీలను బలవంతంగా లాక్కున్న వైసీపీ నాయకులు అందులో నాసిరకం మద్యాన్ని పిచ్చి బ్రాండ్లతో తయారు చేసి ప్రజల్ని దోచుకొంటున్నారని కేంద్రానికి ఫిర్యాదు చేశారు. తాము అధికారంలోకి వస్తే మద్య నిషేధం విధిస్తామని, మద్యం తయారు చేసినా, విక్రయించినా ఏడేళ్లు జైలుకు పంపుతామని మాటిచ్చిన జగన్ తన వారితోనే మద్యం తయారు చేయిస్తున్నారని ఆమె ఆరోపిస్తున్నారు. ఇక చంద్రబాబు స్కిల్ కేసులో జైలుకు వెళ్లడంతో నారా భువనేశ్వరి కూడా రాజకీయ రంగంలోకి దిగారు. నిజం గెలవాలి కార్యక్రమంతో ఆమె తిరుమల శ్రీవారిని దర్శించుకుని యాత్రలకు శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్‌లోని పౌరుషం, చంద్రబాబులోని క్రమశిక్షణెళి మన పోరాట ఆయుధాలని, వీటి ద్వారానే వైసీపీ అరాచక ప్రభుత్వం నుంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకోవాలని భువనేశ్వరి పిలుపిచ్చారు. నిజం గెలవాలి అంటూ కార్యక్రమంతో ఆమె మహాత్మాగాంధీ స్ఫూర్తితో పోరాటం చేస్తున్నామని.. ఆయన బ్రిటిషర్లపై పోరాటం చేస్తే,

మనం స్వేచ్ఛ కోసం ఈ ప్రభుత్వం పై పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. అందరం కలిసికట్టుగా నందమూరి పౌరుషం, చంద్రబాబు క్రమశిక్షణ తో స్వాతంత్యం÷–ర కోసం పోరాడదాం' అని తెలిపారు. చంద్రబాబును ఎన్నిరకాలుగా ఇబ్బందిపెట్టాలని చూసినా అదరడు. బెదరడని స్పష్టం చేశారు. తమ ఇంట్లో నలుగురం నాలుగు దిక్కులైపోయామని.. ఆవేదన చెందారు. ఇక వైసిపి కూడా సామాజిక యాత్ర పేరుతో యాత్రలకు బయలుదేరింది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సిఎం జగన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిఎం జగన్ కూడా ఓ వైపు తాను అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే.. మరోవైపు చంద్రబాబు అవినీతి పాలన పైనా దుమ్మెత్తి పోస్తున్నారు. అక్రమంగా పోగేసుకున్నారని వెళ్లిన ప్రతిచోటా ప్రచారం చేస్తున్నారు. పనిలో పనిగా విమర్శలు గుప్పిస్తున్నారు. సామాజికయాత్ర పేరుతో జిల్లాల్లో యాత్రలకు వైసిపి శ్రీకారం చుట్టింది. ఏపీలో పేదల బతుకులు బాగు చేసిన ఘనత సీఎం జగన్ దేనని వైసీపీ నేతలు ప్రశంసించారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా వైసీపీ 'సామాజిక సాధికార యాత్ర' పేరుతో చేపట్టిన బస్సు యాత్ర ఇచ్ఛాపురం నుంచి ప్రారంభమైంది. మొత్తం 60 రోజుల పాటు మొత్తం 175 నియోజక వర్గాల్లో ఈ యాత్ర కొనసాగనుంది. మొత్తంగా ఎపి రాజకీయాలు ఇలా సాగుతున్నాయి. ఇక ఎన్నికల వేళ తెలంగాణలో రైతుబంధుపై రచ్చ మొదలయ్యింది. ఎన్నికల సమయం లో దీనిపై నిషేధం విధించాలని కాంగ్రెస్ ఇసికి చేసిన ఫిర్యాదుతో రచ్చ మొదలయ్యింది.

# ఉమ్మడి నిజామాబాద్‌లో కారుజోరు

- కెసిఆర్ పోటీతో ఊరూరా ప్రచారహోరు
-గతంలో ఎప్పడూ కానరాని హుషారు
-ప్రచారంలో వెనకబడ్డ కాంగ్రెస్,బిజెపి

నిజామాబాద్,అక్టోబర్ 27 ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్‌లో జోష్ నెలకొంది. కామారెడ్డి బరిలో బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ పోటీకి దగడంతో ఇప్పుడు గతంలో ఎప్పుడూ లేని ఉత్సాహం కానవస్తోంది. కామారెడ్డి పోటీ ప్రభావం కాస్తా ఉమ్మడి జిల్లా అంతటా కానవస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా గులాబీ పార్టీకి ముందునుంచీ కంచుకోటగా ఉంటూ వస్తోంది. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి బిజెపి అభ్యర్థిగా ధర్మపురి అర్వింద్ గెలిచినా... బిజెపికి పెద్దగా ఎదుగుదల కానరాలేదు. బిఆర్ఎస్ ఎక్కడా తగ్గలేదు. అందుకు స్థానిక ఎన్నికలు కూడా రుజువు చేశాయి. ఆది నుంచి నేటి వరకు అన్ని ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీకే ఇక్కడి ప్రజలంతా జై కొడుతున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కనిపిస్తున్నది. కెసిఆర్ రాకతో రెట్టించిన ఉత్సాహంతో గులాబీ జెండాకు జిల్లాలో ప్రజామద్దతు వెల్లువెత్తు తున్నది. ఊరూరా అపూర్వ స్పందన లభిస్తున్నది. పార్టీ అభ్యర్థులకు మద్దతుగా సంఘాలకు సంఘాలే స్వచ్ఛందంగా ముందుకొస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో కారుకే మా ఓటు అని బహిరంగంగానే ప్రకటిస్తు న్నాయి. కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వయం గా గులాబీ దళపతి, సీఎం కేసీఆరే పోటీ చేస్తుండడంతో ఒక్కసారిగా పరిస్థితులు తారుమారు అయిపోయాయి. కామారెడ్డి మొదటి నుంచి బీఆర్ఎస్‌కు పెట్టని కోటగా నిలిచింది. అలాంటి గడ్డపై నుంచి స్వయంగా కేసీఆర్ వచ్చి పోటీ చేస్తుండడంతో ఉద్యమ కాలం నాటి సంగతులను ఇక్కడి ప్రాంత వాసులంతా గుర్తుకు తెచ్చుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్ర

ఆకాంక్షను నిలబెట్టడంలో ఉద్యమ కాలంలో కామారెడ్డి సైతం వేదికగా నిలిచింది. పెద్ద ఎత్తున ఉద్యమాలు జరగడానికి ఈ ప్రాంతం వేదికైంది. నాడు కేసీఆర్‌కు ఈ ప్రాంత ప్రజల మద్దతు పెద్ద ఎత్తున దక్కింది. ఇప్పుడు కూడా అదే స్థాయి లో ప్రజల మద్దతు ఉండబోతున్నది. ఇందులో భాగంగానే గ్రామాల్లో స్వచ్ఛం దంగా కేసీఆర్‌కు జై కొడుతూ కుల సంఘాల వారీగా తీర్మానాలు సైతం చేశారు. కేసీఆర్‌కే మూకుమ్మడిగా ఓట్లేసి గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ సైతం చేశారు. కారు జోరుకు కాంగ్రెస్, బీజేపీ ఇప్పటికే కుదేలయ్యా యని బిఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఎన్నికల షెడ్యూల్ రాకమునుపు నుంచే ఎన్నికల కదనరంగంలో బిఆర్ఎస్ దిగి ప్రజల్లోకి వెళ్తున్నది. నిత్యం ప్రజల్లోనే ఉంటూ బీఆర్ఎస్ శ్రేణులంతా కారు గుర్తుకే ఓటేసే విధంగా ప్రజలను చైతన్యం చేస్తున్నారు. స్పీకర్ పోచయారం శ్రీనివాసరెడ్డి, మంత్రి వేముల ప్రశాంతరెడ్డి లకు తోడుగా ఎమ్మెల్సీ కవిత కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్ఎస్ ఎన్నికల



ప్రచారంతో కాంగ్రెస్, బీజేపీలు డీలాపడి పోయాయని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శలు గుప్పిస్తున్నారు. అధినేత కేసీఆర్ ఆదేశాలతో ఎమ్మెల్యే అభ్యర్థు లంతా జోరుగా ప్రచార పర్వాన్ని చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికీ సగం మంది అభ్యర్థులను కూడా ప్రకటించలేదు.

కెసిఆర్ మీద ఎవరు పోటీ చేస్తారో కాంగ్రెస్, బిజెపిలు తేల్చుకోలదు. అందరికన్నా ముందే అభ్యర్థులను ప్రకటించిన గులాబీ పార్టీ ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నది. బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడకి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ అధినాయకత్వాల తీరుతో దిగువ శ్రేణి నాయకులు, కార్యకర్తలు గులాబీ జెండా వైపు చూస్తున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల హామీలపై ప్రజల్లో సానుకూల స్పందన కనిపిస్తున్నది. అక్టోబర్ 15న సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను కర పత్రాల రూపంలో ఇంటింటికీ బీఆర్ఎస్ కార్యకర్తలు చేరవేస్తున్నారు. మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ గులాబీ దళం ముందుకు సాగుతున్నది. ఆసరా పింఛన్ల మొత్తం పెంపు, రైతుబంధు పెట్టుబడి సాయం రూ.16వేలు, కేసీఆర్ బీమాప్రతి ఇంటికి ధీమా వంటి విప్లవాత్మకమైన పథకాలపై ఇప్పటికే జనాల్లో చర్చ చేస్తున్నారు. బీమా పథకంపై అందరిలోనూ ఆసక్తి పెరిగింది. మహిళా భృతి అంశంపైనా అనుకూలతలు ఏర్పడ్డాయి. మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పదేండ్ల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులను ఇంటింటికెళ్లి ప్రచారం చేస్తున్నారు. ఇక కామారెడ్డి జిల్లాలో స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి విరామం లేకుండా ప్రజల మధ్యే తిరుగుతున్నారు. జుక్కల్‌లో హన్మంత్ షిండే, ఎల్లారెడ్డిలో జాజాల సురేందర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిజామాబాద్ జిల్లాలోనూ ప్రచార కార్యక్రమాలు వినూత్నంగా జోరుగా సాగుతున్నాయి.

ఆర్మూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి నేతృత్వంలో వందలాది మంది కార్యకర్తలు గులాబీ పార్టీ విజయం కోసం జోరుగా ప్రచారం చేస్తున్నారు. వాహనాల ర్యాలీలతో పాటుగా సోషల్ మీడియాలోనూ జీవన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులపై పెద్ద ఎత్తున ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేస్తూ ఇంటింటికీ కేసీఆర్ పరిపాలన గొప్పతనాన్ని వివరిస్తున్నారు. బా ల్కొండ నియోజకవర్గంలో ఇప్పటికే జోరుగా ప్రచా రం చేశారు. రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి మాతృవియోగం కలగడంతో కాసింత బ్రేక్ పడింది. బోధన్‌లో ఎమ్మెల్యే షకీల్ ఆయన భార్య ఫాతిమా ప్రచారం చేస్తున్నారు. నిజామాబాద్ అర్బన్‌లో ఎమ్మెల్యే బిగాల గణెళిశ్ గుప్తా డివిజన్ల వారీగా ప్రచారం చేస్తుండడంతో పాటు కుల సంఘాలతో ప్రత్యేక భేటీలు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. నిజామాబాద్ రూరల్‌లోనూ జోరు కనిపిస్తోంది. నిజామాబాద్ అర్బన్, బోధన్ నియోజకవర్గా లకు బీఆర్ఎస్ ఇన్‌చార్జీగా నియమితులైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం ప్రజల్లోకి వెళ్తున్నారు. తనదైన శైలిలో ప్రసంగిస్తూ జాతీయ పార్టీల తీరును ఎండగడుతున్నారు.

# ఈసారి హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపు కష్టమే..!

**హుజూర్‌నగర్‌ను అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన బిఆర్ఎస్**

హుజూర్‌నగర్,అక్టోబర్27: కాంగ్రెస్ కంచుకోటల్లో ఒకటి హుజూర్‌నగర్. గెలిపించిన ప్రజలను గాలికి వదిలేయడంలో ఆ పార్టీ ప్రదర్శించే వైఖరినే ఉత్తమ్ అమలు చేశారు. 2009, 2014, 2018 వరుసగా మూడు ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించిన ఆయన.. 2019లో ఎంపీగా గెలిచి హస్తిన బాటపట్టారు. ఆపై జరిగిన ఉప ఎన్నికలో హుజూర్‌నగర్‌లో గులాబీ జెండా రెపరెపలాడింది. ఎంపీగా గెలిచిన ఉత్తమ్ రాజీనామాతో 2019లో ఉపఎన్నిక జరిగింది. ఆ పోరులో ఉత్తమ్ సతీమణి పద్మావతిపై బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి 43వేల పైచిలుకు మెజారిటీతో విక్టరీ సాధించారు. గులాబీ పార్టీ గెలుపుతో హుజూర్‌నగర్ పురోగతి మొదలైంది. ఉమ్మడి రాష్ట్రంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలూ పారిశుద్ధ్యం సమస్యతో సతమతమయ్యేవి. అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందాన ఉండేది. ఎన్నికల వేళ ప్రజలకు భారీగా హామీలిచ్చే ఉత్తమ్.. వాటిని అమలు చేయడంలో మాత్రం అంతే ఉత్సాహం కనబర్చేవారుకారని స్థానికుల మాట. పార్టీలో సీనియర్ నేతగా, మంత్రిగా పనిచేసిన అనుభవం నియోజకవర్గ పురోగతికి పనికిరాలేదని కాంగ్రెస్ మద్దతుదారులు సైతం విమర్శించేవారు. తన పలుకుబడితో ప్రజా సంక్షేమాన్ని పట్టాలెక్కిస్తే తమ ప్రాంతం రూపురేఖలు మారిపోయేవి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కేవలం ఏడువేల మెజారిటీతో గట్టెక్కడం, 2019 ఉప ఎన్నికలో పద్మావతి భారీ తేడాతో ఓడిపోవడమే ఉత్తమ్ పనితీరుకు నిదర్శనం. ఆయన చేపట్టిన అభివృద్ధి ఏపాటిదో దారులు లేని ఊళ్లే చెబుతాయి. నాలుగు సబ్‌స్టేషన్లు, రెండు పునరావాస కేంద్రాలు, డిగ్రీ కళాశాల మంజూరు ఇవ్వే విజయాలుగా కనిపిస్తాయి. ఓ దవాఖాన, షాదీఖాన తనను మూడుసార్లు గెలిపించిన ప్రజలకు ఇచ్చిన ఆత్మీయ కానుకలు. తెలంగాణ వచ్చిన నాటి నుంచి నిజమైన సంక్షేమ ఫలాలు హుజూర్‌నగర్ ప్రజలకు చేరువయ్యాయి. ఉప ఎన్నిక సందర్భంగా నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు పూర్తయి హుజూర్‌నగర్ నసీబు మారింది. గడప గడపనూ సంక్షేమ పథకాలు పలకరిస్తున్నాయి. హుజూర్‌నగర్ మున్సిపాలిటీకి రూ.60 కోట్లు, నేరేడుచర్ల మున్సిపాలిటీకి రూ.50కోట్లు, ప్రతి గ్రామ పంచాయతీకి రూ.20 లక్షలు, ఒక్కో మండలానికి రూ.30 లక్షలు నిధులు అందివ్వడంతో ప్రతి గ్రామానికి, పట్టణాకి కొత్తరూపు వచ్చింది. మిర్యాలగూడ- కోదాడ ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా నేరేడుచర్ల, హుజూర్‌నగర్‌లో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటైంది. హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్



కావడంతో ఆర్డీవో కార్యాలయం వచ్చింది. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుతో కార్మికులకు మెరుగైన వైద్యం చేరువైంది. నూతనంగా నిర్మించిన బంజారాభవన్ గిరిజన బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. రూ.1,639 కోట్లతో లిఫ్టులు ఏర్పాటు చేయడంతో నియోజవర్గంలో సాగునీటి స్థిరీకరణ జరిగింది. రూ.27కోట్లతో చెక్‌డ్యాంలు నిర్మించడంతో భూగర్భ జలాల మట్టం పెరిగింది. రూ.58.82 కోట్లతో మిషన్ కాకతీయ కింద 126 చెరువులు పునరుద్ధరించారు. రూ.5.66 కోట్లతో నూతన వంతెనలు నిర్మించారు. మన ఊరు- మన బడి కింద ఎన్నో పాఠశాలలు కొత్త హంగులు సంతరించుకున్నాయి. అవసరార్థులకు రూ.10.77 కోట్లు సీఎం సహాయ నిధి అందింది. దళితబంధు, రైతుబంధు పథకాలు జనజీవనాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దాయి.

# కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

**బీఆర్ఎస్‌తోనే తెలంగాణకు పురోగతి సాధ్యం - కేంద్రమాజీమంత్రి వేణుగోపాలాచారి**

ఆదిలాబాద్,అక్టోబర్27: కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాలలో అగ్రస్థానంలో నిలిచిందని కేంద్రమాజీమ ంత్రి, ఇరిగేషన్ కార్పోరేషన్ ఛైర్మన్ వేణుగోపాలాచారి అన్నారు. పదేళ్లలో తెలంగాణ వ్యవసాయరంగ స్వరూపం మారిపోయిందన్నారు. అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమని, తెలంగాణలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని చారి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్‌తోనే తెలంగాణ అద్భుతం గా అభివృద్ధి చెందుతున్నదని, కృష్ణా, గోదావరి నుంచి వందల కిలో మీటర్ల మేర నీటిని తీసుకొచ్చి.. హైదరాబాద్ ప్రజల దాహర్తిని తీరుస్తున్నామని మాజీమంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత హైదరాబాద్ నగరం విద్యుత్, తాగునీరు, శాంతి భద్రతల వంటి కీలకమైన అంశాలపై దృష్టి సారించి వాటిని బలోపేతం చేయడంలో



విజయం సాధించినట్లు చెప్పారు. పెట్టుబడులను ఆకర్షించే విధంగా మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనీకతతో కృష్ణా, గోదావరి నుంచి వందల కిలో మీటర్ల మేర నీటిని తీసుకువచ్చి హైదరాబాద్ నగర ప్రజల దాహర్తిని తీరుస్తున్నా మన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలన్నా.. అన్ని వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నా బీఆర్ఎస్ తోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. పనిచేసే ప్రభుత్వానికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే హైదరాబాద్‌లో మౌలిక వసతుల కల్పన వేగంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. నగర ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశాన్ని తన వైపు తిప్పుకున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. మన కళ్ల ముందు కనిపిస్తున్న అభివృద్ధి చూసి సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల సమయంలో అనేక పార్టీల నాయకులు గ్రామాలకు వచ్చి అసత్య ప్రచారం చేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలను నమ్మొద్దన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్యం, వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, 24 గంటల కరెంట్, కేసీఆర్ కిట్, రైతు బీమా, రైతు బంధు పథకాలను కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వటం లేదో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నది ఏకైక కేసీఆర్ ప్రభుత్వమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సి నిధులను ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. మోదీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటోందన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ సర్కారు తిరిగి భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని ప్రజలు అశ్వీదించి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. గృహలక్ష్మి పథకంలో ఇండ్లు కట్టుకునే వారికి తప్పక ఇండ్లు మంజూరు చేస్తామన్నారు.

# కుట్టు మిషన్ రూపకర్త సింగర్

## కనిపెట్టి ప్రపంచాన్నే మార్చేశాడు

న్యూఢిల్లీ,అక్టోబర్ 27:కుట్టు మిషన్ రూపకర్త ఐజాక్ మెరిట్ సింగర్ జననం ..ఇదొక సరికొత్త వస్త్ర ప్రపంచాన్ని సృష్టించింది.. వినూత్న రీతుల్లో.. విభిన్న రంగుల్లో.. వివిధ రకాల డ్రెస్సులు మనముందు ఉంటున్నాయి. కొందరు ఫేషన్ అంటారు. మరికొందరు ప్యాషన్ అంటారు. కొత్త కొత్త మోడల్స్‌తో మోడ్రన్ ట్రెండ్‌ను సెట్ చేస్తున్నది వస్త్రం. వస్త్రం పుట్టుక ఏంటి.. అది వస్త్రమెలా అయ్యింది? విభిన్న రీతుల్లో ఎలా డిజైన్ చేయగలుగుతున్నారు? బట్టల్ని కుట్టే సాధనాన్ని ఏమంటారు. దానిని ఎవరు కనిపెట్టడమే అద్భుతం. ఆధునిక యుగంలో కుట్టుమిషన్ లేని జీవితాన్ని ఊహించగలేం. మొదట్లో కుట్టుపని అంతా చేతులతోనే జరిగేది. అలా ఎంతసేపు కుడతాం ఎన్ని బట్టలని కుడతాం.. అందుకే ఐజాక్ మెరిట్ సింగర్ అనే సాదాసీదా వ్యక్తి ఇప్పుడు మనం వాడుతున్న కుట్టు మిషన్‌ను రూపొందించాడు. అయితే మెరిట్ సింగర్ కన్నా ముందు కుట్టుమిషన్‌ను ఎలియాస్ హోవే అనే అమెరికన్ కనిపెట్టాడు. కానీ ఆధునిక పద్ధతుల్లో నేటి పరిస్థితులకు అనుగుణంగా కుట్టుమిషన్‌ను చేసిపెట్టింది మాత్రం సింగరే అని చెప్పొచ్చు.సింగర్ అక్టోబర్ 27, 1811న జన్మించాడు. సాధారణ మధ్యతరగతి కుటుంబం. అమెరికాలోని న్యూయార్క్ పిట్స్‌టౌన్‌లో వాళ్ల నివాసం. జర్మనీ నుంచి వలస వచ్చిన యూదు కుటుంబం. తండ్రి ఆడమ్ సింగర్.. తల్లి రూత్ బెన్సన్. రోజూ ఏదో ఒక పనిచేస్తేనే కుటుంబం గడిచేది. వాళ్ల నాన్న ఏదో కూలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే వాడు.సింగర్ కుట్టుమిషన్ విప్లవాత్మకమైంది

మిగతా అన్ని యంత్రాలను కాకుండా మహాత్మాగాంధీ సింగర్ కుట్టుమిషన్ గురించి చాలా సందర్భాల్లో మెచ్చుకున్నాడు. ఇప్పటివరకు కనిపెట్టిన కొన్ని ఉపయోగకరమైన ఆవిష్కరణల్లో సింగర్ కుట్టుమిషన్ ఒకటి అంటూ ప్రశంసించారు. సింగర్ ఆవిష్కరణకు మార్కెట్లో మంచి గిరాకీ ఏర్పడింది. దీంతో సింగర్ కుట్టుమిషన్‌ల తయారీ సంస్థ ఏర్పాటుచేశాడు. సింగర్ కంపెనీ అమెరికాలోని మొట్టమొదటి బహుళజాతి సంస్థల్లో ఒకటిగా నిలువడం విశేషం. అతడే మొదటిసారిగా కుట్టుమిషన్‌ను కనిపెట్టకపోయినప్పటికీ అతడు తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులను పరిశీలించి పేటెంట్ కూడా సంపాదించుకున్నాడు.




## వరుస నష్టాల తర్వాత లాభాల్లో దేశీయ మార్కెట్లు

వరుస నష్టాల తర్వాత దేశీయ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 634 పాయింట్లు లాభపడి 63782 వద్దకు చేరింది.నిఫ్టీ 190 పాయింట్లు ర్యాలీ అయి 19047 వద్ద స్థిరపడింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి మరకపు విలువ రూ.83.234కు చేరింది.సెన్సెక్స్ 30లోని యాక్సిక్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, టాటా మోటార్స్, నెస్లే, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టీ, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంక్, సన్‌ఫార్మా, విప్రో, భారతీ ఎయిర్‌టెల్ భారీగా లాభపడ్డాయి. అల్ట్రాటెక్ సెమెంట్, ఐటీసీలు స్వల్ప నష్టాలతో ట్రేడయ్యాయి.దేశీయ మార్కెట్లు సానుకూలంగా ఉండటంతో భారత రూపాయి శుక్రవారం స్వల్పంగా 2




పైసలు పెరిగింది. డాలర్ బలపడడం, ముడి చమురు ధరలు పెరగడం వంటివి రూపాయిపై స్వల్ప ప్రతికూల ప్రభావాన్ని కలిగించాయి.

# ఇకపై లోన్ రికవరీ ఏజెంట్ల సమయం ఇదే..

## నియమావళిని ప్రకటించనున్న ఆర్‌బీఐ - అన్ని ఫైనాన్స్ సంస్థలకు వర్తించేలా చర్యలు



బ్యాంకులు, ఇతర ఫైనాన్స్ కంపెనీలు అవసరాలకు అనుగునంగా నిబంధనల ప్రకారం లోన్లు ఇస్తూంటాయి.

వాటిని వసూలు చేయడానికి రికవరీ ఏజెంట్లు ఉంటారు. అయితే రికవరీ ఏజెంట్లకు సంబంధించి ఆర్బీఐ కీలక నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. రికవరీ ఏజెంట్లు రుణాల రికవరీ కోసం ఉదయం 8 గంటలలోపు, సాయంత్రం 7 గంటల తర్వాత రుణగ్రహీతలు ఫోన్ చేయకూడదనే నిబంధనలను ఆర్బీఐ ప్రతిపాదించింది. డైరెక్ట్ సేల్స్ ఏజెంట్లు (డీఎస్‌ఏ), డైరెక్ట్ మార్కెటింగ్ ఏజెంట్లు (డీఎంఏ), రికవరీ ఏజెంట్ల కోసం నియంత్రిత సంస్థలు ఈ నియామవళిని పాటించే విధంగా చూడాలని ఆర్‌బీఐ భావిస్తుంది.

ఆర్‌బీఐ ప్రతిపాదించబోతున్న నిబంధనల ప్రకారం..రికవరీ ఏజెంట్లు కస్టమర్‌లను అభ్యర్థించడం, కాల్ చేసే గంటలు, కస్టమర్ సమాచారం గోప్యత, సంస్థలు ఇస్తున్న ఆఫర్‌లోని ఉత్పత్తుల నిబంధనలు, షరతులను స్పష్టంగా తెలియజేయాలి. బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, పేమెంట?, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియన్ సెంటర్లు, హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు, పట్టణ, రాష్ట్ర, కేంద్ర సహకార బ్యాంకులకు ఈ నిబంధనలు వర్తించనున్నాయి.

రికవరీ ఏజెంట్లు తమ రుణ సేకరణ ప్రయత్నాల్లో భాగంగా ఏ వ్యక్తిపై మానసికంగా, శారీరకంగా ఎలాంటి బెదిరింపులకు పాల్పడకూడదని ఆర్‌బీఐ డ్రాఫ్ట్ నిబంధనల్లో పేర్కొంది. రుణగ్రహీత కుటుంబ సభ్యులు, రిఫరీలు, స్నేహితులను అవమానించడం లేదా వారి ఇంట్లోకి చొరబడడం, మొబైల్ లేదా సోషల్ మీడియా ద్వారా అనుచిత సందేశాలు పంపడం, అనామక కాల్‌లు చేయడాన్ని నిషేధించేలా చర్యలు తీసుకుంటున్నారు.




టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోందో.. సైబర్ మోసాలు కూడా అంతే వేగంగా డెవలప్ అవుతున్నాయి. ఇలాంటి మోసాలకు సంబంధించిన సంఘటనలు గతంలో కోకొల్లలుగా వెలుగులోకి వచ్చాయి

తాజాగా మరో సంఘటన ఇప్పుడు తెరమీదకు వచ్చింది. ఇందులో బాధితులు ఏకంగా రూ. 4.32 కోట్లు మోసపోయినట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

ముంబైకి చెందిన 70 ఏళ్ల వ్యక్తి ఓ సంస్థలో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యారు. అతని భార్యకు ఒక గుర్తు తెలియని వ్యక్తి ఎంప్లాయిస్ ప్రాఫిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నుంచి ఫోన్ చేస్తున్నట్లు నమ్మించి.. ఆమె భర్తకు సంబంధించిన చాలా వివరాలను వెల్లడించి, మీ భర్త పీఎఫ్ ఖాతాలో 20 సంవత్సరాలకు కంపెనీ రూ. 4 లక్షలు డిపాజిట్ చేసినట్లు తెలిపింది.

కంపెనీ డిపాజిట్ చేసిన డబ్బు ఇప్పుడు రూ. 11 కోట్లుకు మెచ్యూర్ అయిందని, ఈ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవడానికి టీడీఎస్, జీఎస్‌టీ, ఇన్‌కమ్ టాక్స్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపాడు. కాలర్ చెప్పినట్లుగా వృద్ధ మహిళ పలుమార్లు రూ. 4.32 కోట్లు వారి ఖాతలో జమచేసింది.

ఎన్ని రోజులకు డబ్బు రాకపోవడం మాత్రమే కాకుండా.. ఇంకా డబ్బు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేయడం,

ఐటీ శాఖకు సమాచారం అందిస్తామని బెదిరించడం కూడా స్టార్ట్ చేశారు.

చివరికి మోసపోయినట్లు గ్రహించిన ఈ వృద్ధ జంట జరిగిన విషయం గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.నిందితులను త్వరలోనే పట్టుకుంటామని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఎక్కువ డబ్బు వస్తుందని అత్యాశ చూపితే

ఎవరూ మోసపోవద్దని, బ్యాంకులకు సంబంధించిన వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## పాండ్యా లేని లోటు తీర్చేందుకు రంగంలోకి కోహ్లి..

### వీడియో షేర్ చేసిన బీసీసీఐ

వన్డే వరల్డ్‌కప్-2023లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా డబుల్ హ్యాట్రిక్‌పై కన్నేసింది. ఇప్పటి వరకు ఆస్ట్రేలియా (6 వికెట్ల తేడాతో), అఫ్గనిస్తాన్(8 వికెట్లు), పాకిస్తాన్(7 వికెట్లు), బంగ్లాదేశ్(7 వికెట్లు), న్యూజిలాండ్(4 వికెట్లు)లను ఓడించిన రోహిత్ సేన తదుపరి ఇంగ్లండ్ పని పట్టేందుకు సిద్ధమైంది.సెమీస్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించే దశలో ఉన్న ఇంగ్లండ్‌ను ఓడించి వరుసగా ఆరో గెలుపు నమోదు చేయాలని భావిస్తోంది. తాజా ఎడిషన్‌లో ఇప్పటి వరకు అజేయంగా ఉన్న తమ రికార్డును అలాగే కొనసాగించాలని చూస్తోంది.


ఇందుకోసం ఇప్పటికే టీమిండియా ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడుస్తున్నారు. ఇంగ్లండ్‌తో మ్యాచ్‌కు వేదికైన లక్నోలో ప్రాక్టీస్ సెషన్‌లో బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ క్రమంలో గురువారం నాటి సెషన్‌కు సంబంధించిన ప్రాక్టీస్ వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది.

నెట్స్‌లో బౌలింగ్ చేసిన కోహ్లి, గిల్, సూర్య

ఇందులో స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, శుబ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ బౌలింగ్ చేయడం ఆసక్తి కలిగించింది. టీమిండియా పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్‌లతో పాటు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్‌లతో కలిసి వీళ్లు బౌలింగ్ చేశారు.రైట్‌ఆర్మ్ పేసర్ అయిన కోహ్లి.. కెప్టెన్ రోహిత్ శర్మకు బౌలింగ్ చేశాడు. గిల్ సైతం తన స్పిన్ బౌలింగ్ నైపుణ్యాలు పరీక్షించుకున్నాడు. ఈ వీడియోకు.. "ప్రతి ఒక్కరు బౌలర్‌గా ఉండాలని కోరుకుంటున్నారు"

## పేరూ పోయె.. డబ్బులూ లేవు...

### తీవ్ర ఇబ్బందుల్లో గ్రెగ్ చాపెల్



గ్రెగ్ చాపెల్.. ఈ పేరు వింటేనే భారత క్రికెట్ అభిమానులు ఒక్కసారిగా ఉలిక్కిపడతాడు. టీమ్ఇండియా కోచ్‌గా ఉన్న రెండేళ్లలో మన జట్టును అతను కొట్టిన దెబ్బ అలాంటిలాంటిది కాదు.ఈ ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు.. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్రలోనే మేటి ఆల్‌రౌండర్లలో ఒకడిగా.. గొప్ప బ్యాట్స్‌మన్‌గా, కెప్టెన్‌గా రిటైరైన చాపెల్ . ఇప్పుడు విరాళాల సేకరణ మీద ఆధారపడ్డాడన్న వార్త అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. చాపెల్ ఈ పరిస్థితుల్లో ఉండటం స్వయంకృతమే అన్న చర్చ జరుగుతోంది.డాన్ బ్రాడ్‌మన్‌ను ప్రపంచ క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప బ్యాటర్లలో ఒకడిగా పేర్కొంటారు. ఆస్ట్రేలియా తరపున అత్యధిక టెస్టు పరుగులతో (6996) బ్రాడ్‌మన్ నెలకొల్పిన రికార్డును తాను రిటైరయ్యే ముందే గ్రెగ్ చాపెల్ (7110) బద్దలు కొట్టాడు. టెస్టులతో పాటు వన్డేల్లోనూ తన పేస్ బౌలింగ్‌తో ఆ కాలంలో మేటి ఆల్‌రౌండర్లలో ఒకడిగా పేరు సంపాదించాడు.

## అర్థం చేసుకునే వాళ్లకు ఒక్క సైగ చాలు..

### ఇంతకంటే: ధోని కామెంట్స్ వైరల్

టీమిండియాకు మూడు ఐసీసీ టైటిళ్లు అందించిన ఘనత మహేంద్ర సింగ్ ధోని సొంతం. టీ20 ఫార్మాట్లో 2007లో తొలిసారిగా ప్రవేశపెట్టిన వరల్డ్‌కప్ ట్రోఫీ గెలచిన ఈ మిస్టర్ కూల్ కెప్టెన్.. 2011లో భారత్‌కు రెండో వన్డే ప్రపంచకప్ అందించాడు.ఆ తర్వాత మళ్లీ చాంపియన్స్ ట్రోఫీ రూపంలో 2013లో మరోసారి ప్రతిష్టాత్మక టైటిల్ సాధించాడు. ధోని శకం ముగిసిన తర్వాత టీమిండియా మళ్లీ ఇంత వరకు ఐసీసీ టోర్నీ గెలిచిన సందర్భాలు లేవు.పదేళ్ల తర్వాతఅయితే, పదేళ్ల తర్వాత సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్-2023 రూపంలో మరోసారి టైటిల్ గెలిచే అవకాశం ముంగిట నిలిచింది భారత్. ట్రోఫీ గెలిచే దిశగా ఇప్పటికే అద్భుతమైన విజయాలతో రోహిత్ శర్మ సారథ్యంలోని జట్టు ముందుకు సాగుతోంది.వరుసగా ఐదు విజయాలతో అజేయంగా

పూర్తి సమతూకంగా కనిపిస్తున్న భారత జట్టు ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఐదూ గెలిచి ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.



## స్పిన్ మ్యాజిక్ అంటే ఇదేనేమో.. జనాలకు ఫ్యూజులు ఎగిరిపోయాయి..!



మహిళల బిగ్‌బాష్ లీగ్ 2023 ఎడిషన్‌లో భాగంగా మెల్‌బోర్న్ స్టార్స్‌తో ఇవాళ (అక్టోబర్ 27) జరుగుతున్న మ్యాచ్‌లో బ్రిస్బేన్ హీట్ స్పిన్ బౌలర్ చార్లీ నాట్ అద్భుతం చేసింది.

ఈ మ్యాచ్‌లో బ్రిస్బేన్ హీట్ నిర్ధేశించిన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మెల్‌బోర్న్ స్టార్స్‌కు చార్లీ నాట్ ఫ్యూజులు ఎగిరిపోయేలా చేసింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ బౌల్ చేసిన నాట్ (రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్ బౌలర్).. నాలుగో బంతికి సోఫియా దంక్లీను క్లీన్ బౌల్డ్ చేసి, బ్యాటర్‌తో పాటు ప్రేక్షకులంతా అవాక్కయ్యేలా చేసింది.

అక్కడెక్కడో ఆఫ్ వికెట్ అవతల పడ్డ బంతి గింగిరాలు తిరుగుతూ వికెట్లను గిరాటు వేయడంతో (మిడిల్ స్టంప్, లెగ్ స్టంప్‌కు) ఆశ్చర్యపోవడం అందరివంతైంది. బ్యాటర్ అలాగే బంతిని చూస్తూ నిశ్చేష్టురాలిగా మిగిలిపోయింది. బంతి అంతలా మెలికలు తిరుగుతూ మాయ చేయడంతో బౌలర్ ముఖంలోనూ వింతహావభావాలు కనిపించాయి. దీనికి సంబంధించిన వీడియోను చూసిన నెటిజన్లు స్పిన్ మాయ అంటే ఇదేనేమో అంటూ కామెంట్లు చేస్తున్నారు. కొందరైతే నాట్ వేసిన బంతిని స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ వేసిన బాల్ ఆఫ్ ద సెంచరీతో పోలుస్తున్నారు. మొత్తానికి స్పిన్ మ్యాజిక్‌కు సంబంధించిన ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరలవుతుంది.

కాగా, ఈ మ్యాచ్‌లో టాస్? ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బ్రిస్బేన్ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. బ్రిస్బేన్ ఇన్నింగ్స్‌లో జార్జియా వాల్ (48 నాటౌట్), చార్లీ నాట్ (31) ఓ మోస్తరు స్కోర్లు చేశారు.

మెల్‌బోర్న్ బౌలర్లు సదర్‌ల్యాండ్, క్యాప్సీ తలో 2 వికెట్లు.. కిమ్ గార్త్, ఇల్లింగ్‌వర్త్ చెరో వికెట్ పడగొట్టారు.అనంతరం 151 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మెల్‌బోర్న్.. 12 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 78 పరుగులు చేసింది. ఆ జట్టు గెలవాలంటే

48 బంతుల్లో మరో 73 పరుగులు చేయాల్సి ఉంది. అలైస్ క్యాప్సీ (44 నాటౌట్) పోరాడుతుంది. బ్రిస్బేన్ బౌలర్లలో చార్లీ నాట్, నికోలా హ్యాంకాక్, జెస్ జోనాస్సెన్, సారా గ్లెన్ తలో వికెట్ పడగొట్టారు.



%చాలా తక్కువ మందికి మాత్రమే సినిమాఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చిన మొదటి మూవీ తోనే మంచి గుర్తింపు లభిస్తూ ఉంటుంది. అలా తెలుగు సినిమాఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చిన మొదటి మూవీ తోనే మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో గాయత్రీ భరద్వాజ ఒకరు. ఈ నటి తాజాగా విడుదల అయినటువంటి టైగర్ నాగేశ్వరరావు సినిమాలో రవితేజ కు జోడిగా నటించింది. ఈ మూవీ అక్టోబర్ 20వ తేదీన మంచి అంచనాల నడుమ ప్రపంచ వ్యాప్తంగా విడుదల అయింది.

ఇకపోతే ఈ సినిమాకు విడుదల అయిన మొదటి రోజు మొదటి షో కే బాక్స్ ఆఫీస్ దగ్గర మంచి టాక్ లభించడంతో ప్రస్తుతం ఈ మూవీ కి ప్రపంచ వ్యాప్తంగా మంచి కలెక్షన్ లు దక్కుతున్నాయి. ఈ మూవీ కి వంశీ దర్శకత్వం వహించగా ... జీవి ప్రకాష్ కుమార్ ఈ సినిమాకు సంగీతం అందించాడు. ఇకపోతే ఈ సినిమాలో ఈ నటి తన నటనతో ... అందచందాలతో రెండింటితోను ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో తెలుగు సినిమాఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చిన మొదటి మూవీ తోనే ఈ నటి తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది.

ఇకపోతే సినిమాల విషయం కాస్త పక్కన పెడితే ఈ బ్యూటీ సోషల్ మీడియాలో కూడా తనకు సంబంధించిన వెరీ హాట్ లుక్ లో ఉన్న ఫోటోలను పోస్ట్ చేస్తూ వస్తుంది. అందులో భాగంగా తాజాగా ఈ బ్యూటీ అదిరిపోయే వెరీ హాట్ లుక్ లో ఉన్న పుచటి వైట్ కలర్ డ్రెస్ ను వేసుకొని తన "లో" దుస్తులు ప్రదర్శితం అయ్యేలా ఉన్న ఫోటోలను తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ కి సంబంధించిన వెరీ హాట్ లుక్ లో ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## లో" దుస్తులు కనిపించేలా డ్రెస్సు వేసుకొని కుర్రకారికి హిట్ పెంచుతున్న హాట్ బ్యూటీ..!




## అర్జీత్‌సింగ్ వాయిస్‌కు ఫిదా అవ్వాల్సిందే..!

### యానిమన్ నుంచి రెండో పాట్ లాంచ్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం యానిమల్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ సోయగం రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం యానిమల్ నుంచి అంటూ సాగే రెండో పాటను లాంఛ్ చేశారు మేకర్స్. సిద్దార్థ్–గరిమా రాసిన ఈ పాటను శ్రేయాస్ పురానీ కంపోజిషన్‌లో పాపులర్ సింగర్ అర్జీత్ సింగ్ పాడాడు. ఆదా తేరా ఇష్క్.. ఆదా మేరా అంటూ అర్జీత్ సింగ్ మ్యాజికల్ వాయిస్‌తో సాగుతున్న ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. యానిమల్ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. హీరోహీరోయిన్లపై ఎమోషనల్‌గా సాగే ఈ పాటను హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేశారు. తండ్రీకొడుకుల రిలేషన్ షిప్ నేపథ్యంలో సాగునున్న ఈ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యానిమల్ పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సూపర్ థ్రిల్ అందించేలా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. యాక్షన్, రొమాన్స్, ప్రతీకారం, డ్రామా, థ్రిల్, సంగీతం.. ఇలా ప్రతీ ఎలిమెంట్‌తో సినిమా ఫుల్ మీల్స్‌లా ఉండనుందట. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

## 50 రోజులు పూరి చేసుకున్న షారుఖ్ 'జవాన్'. మొత్తం వసూళ్లు ఎంతంటే.!

ఎ బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటించిన తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జవాన్' అట్లీదర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.
ఎ బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటించిన తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జవాన్' దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.




ఇప్పటివరకు ఈ చిత్రం సుమారు రూ.1150 కోట్లకు పైగా కలెక్ట్ చేసి బాలీవుడ్ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది. ఇక ఈ ఏడాది పఠాన్‌తో వెయ్యి కోట్లు కొల్లగొట్టిన షారుఖ్.. జవాన్‌తో పఠాన్ రికార్డులను పాతాళానికి పంపుతున్నాడు. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా 50 రోజులు పూర్తి చేసుకున్నట్లు దర్శకుడు అట్లీ ట్విట్టర్ వేదికగా తెలిపాడు. దీనితో పాటు ఒక స్పెషల్ నోట్ పెట్టాడు.జవాన్' సినిమా మీ ముందుకు వచ్చి 50 రోజులవుతోంది.
ఈ మూవీ వచ్చి 50 రోజులు గడిచినా ఇప్పటికీ ఈ చిత్రం కొన్ని లక్షల మంది హృదయాలను గెలుచుకుంటుంది. ప్రపంచమంతా జవాన్ హవా కనిపిస్తూనే ఉంది అంటూ అట్లీ రాసుకోచ్చాడు. దీనితో పాటు ఒక పోస్టర్‌ను కూడా విడుదల చేశాడు. కాగా.. 50వ రోజు కూడా సుమారు రూ.11లక్షలు వసూళ్లు చేసింది ఈ చిత్రం.

## ఎట్టకేలకు 'టిల్లు స్క్వేర్ విడుదల తేది ప్రకటన



కల్ట్ బ్లాక్‌బస్టర్ 'డీజే టిల్లు'లో టిల్లు వంటి గొప్ప వినోదాత్మక పాత్రతో స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగెడ్డ అలరించారు. సిద్ధుని టిల్లు పాత్రలో మరోసారి చూడాలని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండటంతో, సిద్ధు, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలిసి 'డీజే టిల్లు' చిత్రానికి సీక్వెల్‌ను రూపొందించాలని నిర్ణయించారు. వారు రెట్టింపు వినోదం మరియు మస్తీతో 'డీజే టిల్లు' సీక్వెల్ గా 'టిల్లు స్క్వేర్' ప్రకటించారు. ఎందరో ప్రేక్షకులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకుని, ఆసక్తిగా ఎదురుచూస్తున్నందున, మేకర్స్ హడావిడి చేయకుండా, ఒరిజినల్ కి ఏమాత్రం తగ్గకుండా పూర్తి వినోదాత్మకంగా మలచడానికి తమ సమయాన్ని వెచ్చిస్తున్నారు.

## అన్ని బంధాలు నిలబడవు



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో సర్వేశ్ మేవారా దర్శకత్వంలో వహించిన చిత్రం 'తేజస్'. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో కంగనా మాట్లాడుతూ .. పెళ్లిపై తన అభిప్రాయాన్ని తెలిపింది. అలాగే గతంలో బ్రేకప్ అయిన రిలేషన్స్ గురించి చెప్పుకొచ్చింది. "ప్రతి అమ్మాయి తన పెళ్లి, కుటుంబం గురించి కలలు కంటుంది. నేను కుటుంబ, వివాహ వ్యవస్థను ఎంతో గౌరవిస్తాను. ప్రతి ఆడపిల్లలాగే పెళ్లి చేసుకొని నాకంటూ ఓ కుటుంబం ఉండాలని కోరుకుంటాను. ఇదంతా రానున్న ఐదేళ్లలో జరుగుతుంది. అది కూడా పెద్దలు కుదిర్చిన ప్రేమ వివాహమైతే బాగుంటుంది" అని తెలిపింది. తన రిలేషన్స్ గురించి చెబుతూ అనుబంధం, సంబంధాలు ఎప్పుడూ ఒకేలా ఉంటాయని అనుకోకూడదు. రిలేషన్‌షిప్స్‌లో అందరూ సక్సెస్ కాలేదు. నేను కూడా తెలిసి తెలియని వయసులో ప్రేమలో పడి ఫెయిల్ అయ్యాను. దాని వల్ల నాకు మంచే జరిగింది. నేను ప్రేమలో ఉన్నట్లైతే నా సమయాన్నంతా దానికి కేటాయించాల్సి వచ్చేది. అదృష్టవశాత్తు ఆ బంధం నిలవలేదు. దేవుడు నన్ను ఆ దారి నుంచి పక్కకు జరిపి మంచి చేశాడు. లవ్ ఫెయిల్ వల్ల జరిగే ప్రయోజనాన్ని చాలామంది చాలా ఆ?స్యంగా తెలుసుకుంటారు. కానీ నేను చాలా త్వరగానే తెలుసుకున్నా" అని కంగనా అన్నారు. విడుదలకు సిద్ధమైన తేజస్ చిత్రంలో పైలెట్‌గా కనిపించనున్నారు కంగనా.